TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 44 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 31 డిసెంబర్ 2025 వెల 4:00

## బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడుతున్నాం

### - నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 30 (నిజాయితీ) :** బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని, సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ సైతం ఇప్పటికే దాఖలు చేశామని నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల అంశంపై హరీష్‌రావు అబద్ధాల పరంపర కొనసాగుతోందని ధ్వజమెత్తారు. పోలవరం -బనకచర్ల ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ సంఖ్య డబ్లుపి నెం. 1258 అని, ఈ కేసు జనవరి 5న సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి ముందు, కోర్టు నెం. 1, ఐటెం నెం. 11 గా విచారణకు లిస్ట్ అయినట్లు వివరించారు. బనకచర్ల ప్రాజెక్టు పై బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసిన ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధంగా పోరాడుతున్నదానికి స్పష్టమైన నిదర్శనమనిని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హరీష్‌రావు మీడియాకు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే అని స్పష్టం అవుతోందని వివరించారు. సాగునీటి అంశంపై హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు.

## బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



**డెహ్రాడూన్, డిసెంబర్ 30 (నిజాయితీ) :** ఉత్తరాఖండ్ లోని అల్మోరా జిల్లా బిఖియాసైన్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపు తప్పి లోయ లోకి దూసుకెళ్లింది. ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. అల్మోరా జిల్లా ద్వారహత్ నుంచి నైనిటాల్ లోని రామ్‌నగర్‌కు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దేవేంద్ర పించా వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 18 నుంచి 19 మంది ప్రయాణికులు ఉన్నారని తెలియజేశారు. ప్రమాద సమాచారం తెలియగానే రాష్ట్ర వైపరీత్య స్పందన దళాలతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారని సహాయ కార్యక్రమాలు ప్రారంభించారని చెప్పారు. ప్రమాద స్థలంలో అక్కడికక్కడే ఆరుగురు చనిపోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా చనిపోయాడని తెలిపారు. మృతులు 12 మందిలో డ్రైవర్ కూడా ఉన్నాడన్నారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలియజేశారు.

## బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన అభిమాని కుమారునికి నామకరణం చేశారు. కెసిఆర్ చేతుల మీదుగా తమ కుమారుని పేరు పెట్టుకోవాలని ఎదురుచూసిన తెలంగాణ ఉద్యమకారుల దంపతుల కోరిక

**పరిగి, డిసెంబం 30 (నిజాయితీ) :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన అభిమాని కుమారునికి నామకరణం చేశారు. కెసిఆర్ చేతుల మీదుగా తమ కుమారుని పేరు పెట్టుకోవాలని ఎదురుచూసిన తెలంగాణ ఉద్యమకారుల దంపతుల ప్రయత్నం, వైకుంఠ ఏకాదశి పవిత్ర దినం నాడు ఫలించింది. పరిగి నియోజకవర్గానికి చెందిన మల్లేపల్లి గ్రామ నివాసి దొడ్ల నర్సింహులు దంపతులు తమ ప్రియతమ నేత కెసిఆర్‌తో తన కనిష్ట కుమారునికి నామకరణం చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. కాగా...బాబు పుట్టిన తొమ్మిది నెలల నుండి ఎదురుచూస్తున్న వారి ప్రయత్నం, వైకుంఠ ఏకాదశినాడు ఫలించింది. మంగళవారం నాడు నందినగర్ నివాసానికి వెళ్లగా, కుటుంబంతో వచ్చిన దొడ్ల నర్సింహులు అనిత దంపతులను అధినేత కెసిఆర్ ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆ ఉద్యమ దంపతుల కోరికను మన్నించి, వేద పండితుని సలహాతో బాబు జన్మ నక్షత్రం ప్రకారం వచ్చిన, 'సు' అక్షరాన్ని ఆధారం చేసుకుని సుమన్ అనే పేరు పెట్టారు. చిన్నారి బాబును ప్రేమతో తలపై నిమిరి, సంపూర్ణ ఆరోగ్యంతో నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ ఆశీర్వదించారు.



అభిమానులతో కిక్కిరిసిన నంది నగర్ తమ ప్రియతమ నేత, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసేందుకు మంగళవారం నందినగర్ నివాసానికి అభిమానులు, పార్టీ నేతలు,కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. దాంతో నందినగర్ నివాసం సందడిగా మారింది. గత రెండు రోజులుగా తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు తనతో ఫొటోలు దిగేందుకు కెసిఆర్ అవకాశం కల్పించారు. ఒక్కసారైనా కెసిఆర్‌తో ఫోటో దిగాలనే తమ కోరిక నెరవేరడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

## కరాటేలో హైదరాబాద్ యాప్రాల్‌కు చెందిన విద్యార్థికి గోల్డ్ మెడల్




**హదరాబాద్, డిసెంబం 30 (నిజాయితీ) :** నగరంలోని యాప్రాల్‌కు చెందిన భవ్య నమాని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) అసోసి యేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) గుర్తింపు పొందిన 6వ ఆల్ ఇండియా కరాటే చాంపియన్‌షిప్ (నేషనల్స్)లో పాల్గొన్నారు. అలాగే భారత్, జపాన్, నేపాల్, బంగ్లాదేశ్, ఉజ్బెకిస్తాన్, ఇరాన్ దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఎస్‌కెజెఎస్ 13వ అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో కూడా ఆమె పోటీపడ్డారు. ఈ రెండు పోటీలలో కలిపి మొత్తం నాలుగు మ్యాచ్‌లు ఆడి, ఫిమేల్ అడల్ట్65 కిలోల కుమిటే విభాగంలో విజయం సాధించి బంగారు పతకాలు గెలుచుకున్నారు. తన విజయానికి నిరంతర మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, శిక్షణ అందించిన తన కోచ్ గ్రాండ్‌మాస్టర్ ఎస్. శ్రీనివాసన్, ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే చోట ముగ్గురు మృతి

► ఒక్కసారిగా గ్రామంలో విషాదం ► అయ్యప్ప ఇరుముడికి బ్రేక్

► పరామర్శించిన మాజీ మంత్రి




**గోపాల్‌పేట, డిసెంబర్ 30 (నిజాయితీ) :** ఒకే చోట ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామం ఒక్కసారిగా విషాదఛాయల అలుముకున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఒకేసారి పలు కారణాలతో మృతి చెందారు. గోపాల్పేటకు చెందిన దొడ్డి నాగన్న (60 ) ప్రవేట్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. తనకు అనారోగ్యం ఉండడంతో హైదరాబాద్ కి చికిత్స నిమిత్తం వెళ్లి రాత్రి మృతి చెందాడు. అదేవిధంగా పసుపుల ఈశ్వర్ (40) ట్రైలర్ పని చేస్తూ జీవనం కొనసాగుతున్నారు అయితే రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మరొకరు ఇదే గ్రామానికి చెందిన యాప చెట్టు రామచంద్రయ్య (70) అనారోగ్యంతో రాత్రి మృతి చెందాడు. గ్రామంలో ఒకేరోజు ఒక్కసారే ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అల్కుకున్నాయి. ఎప్పుడు ఇలా ఉండేది కాదని వరుసమరణాలు మాత్రమే జరిగేవన్నీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అయ్యప్ప ఇరుముడికి బ్రేక్...**

ఒకే గ్రామానికి చెందిన 60 మంది అయ్యప్పలు 41 రోజులపాటు మాలాధారణ ధరించి మంగళవారం శ్రీ చెన్నకేశవ ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్పలంతా ఇరుముడి ధరించి శబరిమలై వెళ్లేందుకు సిద్ధమయ్యారు. తెల్లవారుజామునే ముగ్గురు వ్యక్తులు గ్రామంలో మృతి చెందారని. అయ్యప్పలు ఈ ఇరుముడి కార్యక్రమాన్ని ఇక్కడ విరమించుకొని వనపర్తి లో ఉన్న అయ్యప్ప టెంపుల్ కి వెళ్లి ఇరుముడి ధరించుకుంటున్నట్లు తెలిసింది.

**పరామర్శించిన మాజీమంత్రి...**

గోపాలపేట మండల కేంద్రంలో ముగ్గురు వ్యక్తులు ఒక్కసారే మృతి చెందడం విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గోపాలపేట మండల కేంద్రానికి చేరుకొని మృతుల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. మాజీమంత్రి వెంట కర్రోళ్ల సర్పంచ్ స్వప్న భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రైతుబంధు అధ్యక్షులు తిరుపతి యాదవ్ పట్టణ అధ్యక్షులు రాజేష్ గౌడ్ సీనియర్ నాయకులు మన్యం నాయక్ ఎద్దుల గోపాల్ పసుపుల గోపాల్ రాజు బాలచంద్రయ్య శ్రీనివాసులు గాజుల శీను నాగరాజు కొంకరి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లోనే ప్రసవం

**పెద్దకొత్తపల్లి, డిసెంబం 31 (నిజాయితీ) :** హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లోని ప్రసవం : హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యలో ఓ మహిళ మగ శిశువుకు జన్మనిచ్చింది. మంగళవారం 3 గంటల ప్రాంతంలో పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కార్పాముల గ్రామానికి చెందిన మంజుల పుట్టినప్పులు విపరీతంగా రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు అక్కడ నుండి తీసుకొస్తుండగా మార్గమధ్యంలో వస్తుండగా నాయన పెల్లి మైసమ్మ దగ్గర సమీపంలో పురిటి నొప్పులు అధికంగా రావడంతో డాక్టర్ శివ గారి సహాయంతో అంబులెసేనే పండంటి మగ బిడ్డకు పురుడు పోశారు ఈఎంటి మల్లికార్జున్ పైలెట్ శేఖర్ డెలివరీ తనంతరం నాగర్ కర్నూల్ హాస్పిటల్ లో జాయిన్ చేయడం జరిగింది



ఈ కేసులో డెలివరీ ఇంకా కొన్ని రోజులు ఉందంటూ వాళ్ళ భర్త గారు టూర్లు వెళ్లారు ఇంటిదగ్గర ఎవరు మగవారు లేకున్నా 108 సిబ్బంది మీద నమ్మకంతో కాల్ చేశారు మీరు వచ్చి మాకు ధైర్యం నింపి డెలివరీ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ చాలా సంతోషం వ్యక్తం పరిచారు

బుధవారం, డిసెంబర్ 31, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# సాతాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30 (నిజాయితి) :**
వరి కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లపై ఆరా, తీసిన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు, నమోదు విధానం, తూకం ప్రక్రియ పై ఆరా తీశారు.
కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి, ధాన్య నాణ్యత, తేమ శాతం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమేర వరి ధాన్యం కొనుగోలు చేయబడిందో, ఎంతమంది రైతులు తమ పంటను విక్రయించారో సంబంధిత సిబ్బందిని ప్రశ్నించి వివరాలు సేకరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని, తూకంలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని అది, కారులను ఆదేశించారు. అలాగే, కొనుగోలు చేసిన వరి ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో రైతుల ఖాతాల్లో 48 గంటల్లోజమ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు మద్దతు ధర అందేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి, , డిపిఎం. కృష్ణయ్య, ఏసిఎంసంతోష్, కమిటీ మెంబర్ అరుణమ్మ చంద్రకళ. సిసి బాలచందర్, తదితరులు ఉన్నారు.

# రామ్ లాల్ నాయక్ పదవీ విరమణ సన్మానం,



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30 (నిజాయితి) :**
బుధవారం పదవి విరమణ చేయనున్న జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వడ్త్యా ఉమ్లా రామ్ లాల్ నాయక్,మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వడ్త్యా ఉమ్లా రామ్ లాల్ నాయక్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ,%ా% ఏ బాధ్యత ఇచ్చిన అంకితభావంతో పనిచేసేవారని, జిల్లాలో వడ్త్యా ఉమ్లా రామ్ లాల్ నాయక్ తన సేవా కాలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు చేరేలా కీలక పాత్ర పోషించారని కలెక్టర్ ప్రశంసించారు. ఆయన అందించిన సేవలను జిల్లా యంత్రాంగం గుర్తుంచు కుంటుందని, అవసరమైన సందర్భాల్లో ఆయన అనుభవం, మార్గదర్శకత్వాన్ని వినియోగించు కుంటామని పేర్కొన్నారు.
ప్రజలకు సేవ చేయడం ప్రతి ఒక్కరికీ దక్కే అదృష్టం కాదని, ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజాసేవ చేసే అవకాశం లభించడం నిజంగా గౌరవప్రదమని అన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో పని చేసి ఉన్నతాధికారుల మన్ననలను పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో ఆత్మసంతృప్తిని, గర్వాన్ని కలిగిస్తుందని తెలిపారు.
పదవీ విరమణ అనంతరం మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమకు ఆసక్తి ఉన్న వ్యవసాయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పదవీ విరమణ జీవితం కొత్త దశకు ఆరంభమని, ఈ దశలో సమాజానికి తమ అనుభవంతో మరింత సేవ చేయవచ్చని సూచించారు.
ఈ సందర్భంగా రామ్ లాల్ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడి నుండి ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ స్థాయి వరకు వివిధ ప్రాంతాల్లో పనిచేశానని, సుదీర్ఘంగా ప్రభుత్వ సర్వీసులో పనిచేసి ప్రతి ఒక్కరూ మనలను పొందాలని నాకు సహకరించిన జిల్లా వివిధ సంఘాల నాయకులకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి లతో పాటు వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని వారిని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

# ఎరువుల పంపిణి లో ఎలాంటి అలసత్వం వహించిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ సంతోష్

### యూరియాను ఒకే దగ్గర నిలువ చేయడం పై కలెక్టర్ ఆగ్రహం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30 (నిజాయితి) :**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక వ్యవసాయ కేంద్రం, యూరియా లభ్యత, సరఫరాను పర్యవేక్షిస్తున్నారు, యూరియా కొరత లేకుండా రైతులందరికీ అందేలా చూడాలని, అవసరమైతే ఉదయం 6 గంటల నుంచే అమ్మకాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు, కృత్రిమ కొరత సృష్టించవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, %ా%.. రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సరఫరాలో జాప్యం చేయకుండా చూడాలని, ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెద్దకొత్తపల్లి వ్యవసాయ కేంద్రంలో యూరియాను ఒకే దగ్గర దంపు చేయడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం చేశారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హెూల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల్లో గ్రామాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు రోజువారీగా రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని తనిఖీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - అదనపు కలెక్టర్ అమరేందర్



**నాగర్‌కర్నూల్ డిసెంబర్ 30 (నిజాయితి) :**
ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు,
నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్,
ఫిబ్రవరి 25 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్,అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ, %ా%.. ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 34 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 13,547 మంది హాజరు కానున్నారని, అందులో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 6879 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం పరీక్షలకు 6668 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు, సిట్టింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరయ్యేలా పరీక్ష సమయానికి అనువుగా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించాలని ఆదేశించారు. రవాణా, పోలీస్, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష,




**నాగర్‌కర్నూల్ డిసెంబర్ 30 (నిజాయితి) :**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
నాగర్‌కర్నూల్ జిల్లాలోని మున్సిపాలిటీలకు సంబంధించి అన్ని వార్డుల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి మున్సిపాలిటీల్లో ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,%ా%. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 30న పోలింగ్ స్టేషన్ల వారీగా డేటాను తిరిగి అమర్చాలని, 31న వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల సమాచారాన్ని పునర్వ్యవస్థీకరించి, అదే రోజు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల రోల్స్‌లో డేటాను చేర్చాలని సూచించారు. జనవరి 1న పేర్లు, చిరునామాలపై అభ్యంతరాలను స్వీకరించి, అనంతరం నోటీసు బోర్డులపై పోలింగ్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని తెలిపారు. జనవరి 5న మున్సిపాలిటీ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని, 6న జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారుల సమీక్ష అనంతరం జనవరి 10న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు మున్సిపాలిటీ కేంద్రాల్లోనే ఓట్ల లెక్కింపుకు అవసరమైన భవనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ కమిషనర్లకు సూచించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

## జనవరి 8 నుండి 18 వరకు గ్రామాలలో క్యాంపియన్

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్





**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 29 (నిజాయితి) :**
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు సోమవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య,అతిథిగా హాజరయ్యారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మికుల హక్కులను హరించే విధంగా పార్లమెంటులో నిర్ణయాలు చేస్తుందని ఆయన విమర్శించారు యూపీఏ ప్రభుత్వం ఆయంలో వామపక్షాల బలంతో తీసుకువచ్చిన మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వికసిత్ భారత్ జి రాంచి చట్టాన్ని తీసుకువచ్చి కేంద్రం బాధ్యతగా ఉన్న చట్టాన్ని రాష్ట్రాలపై నెట్టి నీరుగార్చి పేదల నోటికాడి కూడు గుంజుకుంటుందని ఆయన అన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కుగా ఉన్న చట్టాలను తుంగలో తొక్కుతుందని ఆయన అన్నారు 1965 లో హరిత విప్లవ కాలంలో కేంద్రం విత్తన దిగుమతి చట్టం తీసుకువచ్చి నేటి పరిస్థితులు మారి నేడు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం విత్తనాలను 20 దేశాల ఎగుమతులు చేస్తున్నది 2004 లో రైతు సంఘాల పోరాట ఫలితంగా విత్తన చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టిన కార్పొరేట్ సంస్థలు చట్టం కాకుండా ఒత్తిడి తెస్తూ రైతులకు కనీస ధర కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు గ్రామ గ్రామాన వివరిస్తూ ప్రజల చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశ్యా నాయక్ ఆంజనేయులు బి ఆంజనేయులు నరసింహ ఏపీ మల్లయ్య ఎం శ్రీనివాసులు రామయ్య శంకర్ నాయక్ పరశురాములు బాలస్వామి శివ వర్మ నాగరాజు అశోక్ దశరథం నిర్మల మల్లేష్ మధు సైదులు తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతలు అదుపులోనే వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ




**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు. మహిళా పోలీసులు భేష్.తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొదటి స్థానంలో తెలంగాణ. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.సైబర్ నేరాలు తగ్గాయ్.దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్.తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.సీఐడీ విచారణలో నయీమ్ కేసు.ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామ న్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించా మన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## హాస్టల్ వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు



**భూపాలపల్లి, డిసెంబర్ 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై వేటు పడింది. హాస్టల్‌లోకి ఆగంతకులు ప్రవేశించిన ఘటనపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రసారమైయ్యాయి. దీనిపై ప్రభుత్వం స్పందించింది. ఆ హాస్టల్ వార్డిన్ భవానీపై సస్పెన్షన్ వేటు వేసింది. జిల్లాలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. గత కొద్ది రోజులుగా హాస్టల్‌కు వరుసగా ఆగంతకులు వస్తున్నారు. గంట, గంటన్నర హాస్టల్‌లో ఉండి వారు వెళ్లిపోతున్నారు. దీంతో హాస్టల్‌లోని విద్యార్థులు 100 నెంబర్‌కు ఫోన్ చేసి వాస్తవ పరిస్థితిని వివరిచారు. అనంతరం హాస్టల్‌కు పోలీసులు వచ్చారు.కానీ ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ ఎవరు దీనిపై స్పందించలేదు. అయితే పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంపై హాస్టల్ వార్డెన్ భవానీ.. విద్యార్థినులపై మండిపడ్డింది. దీంతో వారిపై విచక్షణ రహితంగా దాడి చేసింది. అందుకు సంబంధించిన చిత్రాలను సైతం ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించింది.హాస్టల్ వార్డెన్ భవానీని సస్పెండ్ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. మీడియాలో కథనాలు రావడంతో.. జిల్లా అధికారులు సైతం స్పందించారు. ఈ ఘటనపై వారు ఆరా తీశారు. మరికాసేపట్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సైతం ఈ ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించనున్నారు. జరిగిన సంఘటనపై విద్యార్థులతో ఆయన మాట్లాడి.. వారికి భరోసా కల్పించనున్నారు.

# కొండగట్టుకు మహర్దశ సాకారం కానున్న ఏళ్లనాటి కల 3న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భూమిపూజ



**కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తుల ఏళ్లనాటి కల సాకారం కాబోతుంది. ఏడాదిన్నర క్రితం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వంద గదుల నిర్మాణానికి హామీ ఇవ్వగా.. జనవరి 3న భూమి పూజ జరగనుంది. సుమారు రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో నిర్మించనున్న 96 గదుల ధర్మశాల, దీక్షా పరుల మాల విరమణ మండపానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేయనున్నారు. కొండగట్టు అంజన్నకు, పవన్ కళ్యాణ్‌కు మధ్య ఒక విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉంది.గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు, ప్రచార రథంపై పవన్ కళ్యాణ్ ప్రమాదవశాత్తు విద్యుదా ఘాతానికి గురయ్యారు. ఆ ప్రమాదం నుండి తృటిలో ప్రాణాపా యం తప్పడంతో.. తాను అంజన్న కృప వల్లే బ్రతికానని ఆయన బలంగా నమ్ముతారు. ఆ కృతజ్ఞతతోనే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన 'వారాహి' వాహనానికి కొండగట్టులోనే పూజ చేయించి ప్రచారాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జూన్ 29న ఆలయాన్ని దర్శించినప్పుడు.. అక్కడి వసతుల లేమిని గమనించి, వంద గదుల నిర్మాణం చేపడతానని మాటిచ్చారు.ప్రస్తుతం కొండగట్టుపై భక్తుల వసతి సౌకర్యాలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. ఆలయ నిర్వహణలో ఉన్న సుమారు 35 గదులు కూడా ఏమాత్రం సౌకర్యవంతంగా లేవు. నిత్యం వేలాదిగా తరలివచ్చే భక్తులకు కనీసం తలదాచుకునే చోటు దొరకడం లేదు. రాత్రిపూట బస చేయాలనుకునే భక్తులు గదులు దొరక్క ఆరుబ యట చలిలోనే నిద్రించాల్సి వస్తోంది. ఉన్న కొన్ని గదుల్లో నీటి సరఫరా, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక సదుపాయాలు మృగ్యమ య్యాయి. 20 గదుల మారుతీ నిలయం సహా పాత గదులన్నీ శిథిలావస్థకు చేరాయి. ఇప్పుడు టీటీడీ నిధులతో నిర్మిం చబోయే ఆధునిక ధర్మశాల భక్తుల ఈ ఏళ్లనాటి కష్టాలను తీర్చనుంది.ఈ ప్రాజెక్టు కోసం 'వై ' జంక్షన్ సమీపంలోని ఘాట్ రోడ్డు పక్కన ఉన్న స్థలాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు ఇప్ప టికే పరిశీలించి ఆమోదించారు. ఎమ్మెల్యే సత్యం, ఆలయ ఈవో శ్రీకాంతరావు లేఖలు రాస్తూ పవన్ కళ్యాణ్‌ను అనుసరించడం, ఆయన చొరవతో టీటీడీ బోర్డు నుండి నిధులు మంజూరు కావ ం చకచకా జరిగిపోయాయి. మాలధారణ చేసే స్వాము లకు విడిగా మాల విరమణ మండపం నిర్మించడం వల్ల ఆలయ ప్రాం గణంలో రద్దీ తగ్గి, సాధారణ భక్తులకు కూడా ఇబ్బంది లేకుండా దర్శనం లభిస్తుంది. జనవరి 3న జరగనున్న భూమి పూజతో కొండగట్టు అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం మొదలుకానుంది.

## చైనా మాంజా సమాచారం ఇస్తే నజరానా



**హైదరాబాద్:** ప్రాంణాంతకంగా మారుతున్న చైనా మాంజా అమ్మకందారుల సమాచారం ఇస్తే ఐదు వేల రూపాయలు నజరానా ఇవ్వడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ చైనా మాంజా వల్ల జరుగుతున్న అనేక అనరాధాలు తన దృష్టికి వచ్చాయని, పోలీసులు ఈ మాంజాను నిషేధించినా కొందరు రహస్యంగా అమ్ముతున్నారని అన్నారు.దీనివల్ల చాలా మంది మృత్యువాత పడుతున్నారని, ఇక మీదట ఖైరతాబాద్ నియోజకవర్గం చైనా మాంజా అమ్మకం దారులను అడ్డుకునేందుకు పోలీసులతో కలిసి కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేస్తారన్నారు. ఎక్కడైనా మాంజా అమ్ముతున్నట్టు తెలిస్తే వెంటనే క్యాంపు కార్యాలయంలోగాని, స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టికిగాని తీసుకువస్తే పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి కేసులు పెట్టేలా చూస్తామని చెప్పారు.

# నవీన్ యాదవ్ ఎన్నికను రద్దు చేయాలి హైకోర్టులో పిటిషన్



జూబ్లీహిల్స్ ఎన్నికలు ముగిసి.. ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన నవీన్ యాదవ్ విజయం సాధించి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని.. తొలిసారి ప్రసంగించారు. ఇదిలా ఉంటే ఈ ఎన్నికపై ఇంకా పలు ఆరోపణలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా నవీన్ యాదవ్ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ.. బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత సోమవారం నాడు హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు.వాస్తవాలను కప్పిపెట్టి నామినేషన్ సమర్పించారని. అలానే ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని. అందుకే నవీన్ యాదవ్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం. నామినేషన్ సందర్భంగా అభ్యర్థి సమర్పించిన అఫిడవిట్‌లో వారి ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర, విద్యార్హతలు తదితరాలను వెల్లడించాల్సి ఉందని సునీత తెలిపారు. అలా వెల్లడించని పక్షంలో వారి ఎన్నికను రద్దు చేయొచ్చని సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా ఉందన్నారు.అయితే, దీనికి విరుద్ధంగా నవీన్ యాదవ్ తన అఫిడవిట్‌లో ఆయన నేర చరిత్ర వివరాలను పూర్తిస్థాయిలో వెల్లడించలేదని మాగంటి సునీత ఆరోపించారు. నవీన్ యాదవ్ సమర్పించిన నామినేషన్ లోపభూయిష్టంగా ఉందని.. దాన్ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించాల్సి ఉందని ఆమె తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికల అధికారికి పలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని.. కనుక ఆయన ఎన్నికను రద్దు చేయాలని మాగంటి సునీత తెలంగాణ హైకోర్టును కోరారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. త్వరలోనే దీనిపై విచారణ చేపట్టే అవకాశం ఉంది అంటున్నారు. తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల సందర్భంగా.. తొలిసారి ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టిన నవీన్ యాదవ్ తన తొలి ప్రసంగంతోనే అందరి దృష్టిని ఆకర్షించారు. ఎమ్మెల్యే హోదాలో తన మొట్టమొదటి ప్రసంగంతోనే నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో నవీన్ యాదవ్ భావోద్వేగానికి గురయ్యారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి.. గెలిపించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## న్యూఇయర్ సెలబ్రేషన్స్ మందుబాబులకు శుభవార్త




**హైదరాబాద్ :** మరి కొన్ని గంటల్లో 2025 సంవత్సరం ముగిసిపోతుంది. 2026 కొత్త సంవత్సరం అడుగుపెడుతుంది. పాత ఏడాదికి వీడ్కోలు పలికి.. కొత్త జోష్‌తో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు హైదరాబాద్ మహానగరం రెడీ అవుతోంది. డిసెంబర్ 31 సాయంత్రం నుంచే వేడుకలు మొదలవుతాయి. ఇక ఇయర్ ఎండ్.. కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది. 24 గంటల పాటు మందు బాబులు మద్యం మత్తులోనే ఉంటారు. పైగా ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం మద్యం విక్రయాల సమయాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 31న అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం షాపులు తెరిచి ఉంచవచ్చు.ఈక్రమంలో న్యూఇయర్ మద్యం అమ్మకాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక జీవో జారీ చేసింది. డిసెంబర్ 31 సందర్భంగా.. బుధవారం అర్ధరాత్రి 12 దాకా మద్యం అమ్మకాలకు సంబంధించి మద్యం దుకాణాలకు అనుమతి ఇస్తున్నట్లు ఈ జీవోలో పేర్కొంది. అలాగే.. బార్లు, క్లబ్‌లతో పాటుగా ఈవెంట్లు నిర్వహించేందుకు అనుమతి తీసుకున్నవారికి కూడా అర్ధరాత్రి 1 గంట వరకు మద్యం అమ్మకానికి అనుమతి ఇస్తున్నట్లు జీవోలో పేర్కొంది.కొత్త ఏడాది వేడుకలకు మద్యం అమ్మకాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వడంతో పాటు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ.. నేడు, రేపు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనుంది. ఇదిలా ఉంటే..హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇప్పటికే చాలా చోట్ల పాత ఏడాదికి వీడ్కోలు పలికి.. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రాజధాని శివారు ప్రాంతంలో పెద్దమొత్తంలో ఈవెంట్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అబ్కారీ శాఖ చెబుతోంది.

# అలర్ట్ న్యూఇయర్ వేళ పోలీసుల కీలక సూచన




**హైదరాబాద్, డిసెంబరు 30 :** నూతన సంవత్సర వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో ని సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈ వేడుకల అనంతరం ప్రజలు ఇంటికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా క్యాబ్, ఆటో, బైక్ సేవల విషయంలో ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావ్ భూపాల్ విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సర వేడుకల రాత్రి నగరంలో రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబ్‌లు రాకపోవడం, ఆటో లేదా బైక్ డ్రైవర్లు చెప్పిన ప్రాంతానికి రావడానికి నిరాకరించడం, లేదా సాధారణం కంటే అధికంగా డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని జాయింట్ సీపీ తెలిపారు అటువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. ఆటో, క్యాబ్, బైక్ డ్రైవర్లు అధిక చార్జీలు అడిగినా, లేదా బుక్ చేసిన క్యాబ్ రావడంలో నిర్లక్ష్యం చూపినా వెంటనే ఈ 94906 17346 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గజరావ్ భూపాల్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల అనంతరం రాత్రి వేళ ఒంటరిగా ప్రయాణించే వారు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరమంతా ట్రాఫిక్ పోలీసులు, పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణానికి అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

## ఆరోపణలు కాదు ఆధారాలు కావాలి



**హైదరాబాద్, డిసెంబరు 30 :** వరకట్న వేధింపుల కేసుల్లో ఆరోపణలు ఉంటే సరిపోవని .. పక్కా ఆధారులండాని తెలంగాణ హైకోర్టు అభిప్రాయపడింది. పక్కా ఆధారాలుంటేనే నిందితులకు శిక్షలు విధించటానికి వీలుంటదని స్పష్టం చేసింది. వికారాబాద్ జిల్లాలో 2011లో జరిగిన ఒక వివాహిత వరకట్న వేధింపుల ఆత్మహ త్య కేసులో కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసులో కింది కోర్టు విధించిన జీవిత ఖైదు శిక్షను కొట్టివేస్తూ. నిందితులుగా ఉన్న ఐదుగురు కుటుంబ సభ్యులను నిర్దోషులుగా ప్రకటించింది. జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డిలతో కూడిన ధర్మాసనం.. ప్రాసిక్యూషన్ నిందితులపై నేరా న్ని నిరూపించడంలో విఫలమైందని స్పష్టం చేస్తూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. వివరా ల్లోకి వెళితే. 2011 ఆగస్టులో వివాహమైన 15 నెలలకే ఒక మహిళ ఆత్మహత్య చేసుకుంది. అద నపు వరకట్నం కోసం భర్త, అత్తమామలు, ఆడపడుచు, ఆమె భర్త వేధిస్తున్నారంటూ బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారించిన వికారాబాద్ ట్రయల్ కోర్టు.. 2016లో ఆ ఐదుగురిని దోషులుగా తేల్చి వారికి జీవిత ఖైదు శిక్ష విధించింది. దీనిని సవాలు చేస్తూ నిందితులు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం.. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 304–బి కింద ఒక నేరాన్ని పరిగణించాలంటే కొన్ని కీలక నిబంధనలు ఉండాలని గుర్తుచేసింది. కేవలం వేధింపుల ఆరోపణలు ఉంటే సరిపోదని.. మరణానికి కొద్దిసేపటి ముందు వరకట్నం కోసం వేధింపులు జరిగినట్లు ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది. విచారించలేదని తెలిపింది. బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన మొదటి స్టేట్‌మెంట్‌కు.. కోర్టులో చెప్పిన సాక్ష్యాలకు మధ్య భారీ వైరుధ్యాలు ఉన్నాయని కోర్టు గుర్తించింది. మరణానికి ముందు వేధింపులు జరిగినట్లు ఎక్కడా పోలీసులకు ఫిర్యాదు చేయలేదని, కనీసం పంచాయితీలు కూడా జరగలేదని బాధితురాలి తండ్రి అంగీకరించిన విషయాన్ని గుర్తు చేసింది.

# సంవత్సరానికి రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు జీహెచ్ఎంసీ ఆమోదం




**హైదరాబాద్:** నగరాన్ని అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దే దిశగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అడుగులు వేస్తోంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 11,460 కోట్ల భారీ బడ్జెట్ ముసాయిదాకు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి బడ్జెట్ కేటాయింపులను సుమారు రూ. 745 కోట్లు పెంచడం విశేషం. నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, జీహెచ్ఎంసీలో విలీనమైన 27 స్థానిక సంస్థల పరిధిలోని అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని అధికా రులు ఈ ప్రతిపాదనలను సిద్ధం చేశారు.ఈ బడ్జెట్‌లో సింహభాగం నిధులను నగర రహదారుల రూపురేఖలు మార్చేందుకు కేటాయించారు. ముఖ్యంగా 'సమగ్ర రహదారి నిర్వహణ కార్యక్రమం', 'హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ప్రాజెక్టుల ద్వారా ప్రధాన రహదారులు, వంతెనల ఆధునీకరణకు పెద్దపీట వేశారు. మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రూ. 90 కోట్ల గ్రీన్ బడ్జెట్‌ను, పారిశుధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం రూ. 746 కోట్లను కేటాయించారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# టీడీపీ కార్యాలయంలో 'కొత్త' సందడి

**అనంతపురం:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కొత్త సందడి నెలకొంది. పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఇతర కమిటీ నాయకులు రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం తొలిసారి అడుగుపెట్టారు. కొత్త జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, పూర్వపు అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ నుంచీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత పూజలు చేసి, తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పూల నాగరాజు, శ్రీధర్ చౌదరికి జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శ్రేణులు బొకేలు, శాలువాలతో అభినందనలు తెలిపారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ రాష్ట మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు కొత్త సారధులకు అభినందనలు తెలిపారు. పూల నాగరాజు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. అందుకు స్థలం కేటాయించాలన్న కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు స్పష్టం చేశారు. దీనిపై తొలి సంతకం చేసినట్లు కొత్త అధ్యక్షుడు వివరించారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్


**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

# ఇలా చేస్తే మీ పార్టీ సమాధే
## జగన్‌పై మంత్రి కొల్లు ఫైర్



**ప్రకాశం, డిసెంబర్ 30:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం , ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని మండిపడ్డారు. రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామని.... లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# అజ్ఞాతంలో వల్లభనేని
## వంశీ పోలీసుల గాలింపు



**కృష్ణా, డిసెంబరు 30 :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్ మరోసారి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. 2024 జూన్ 7వ తేదీన సునీల్ అనే వ్యక్తిపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా వంశీ ఉన్న విషయం తెలసిందే. ఈ క్రమంలో ఆయనపై మరింత తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. ఈ నెల 17వ తేదీన మాచవరం పోలీసులు వల్లభనేని వంశీపై హత్యాయత్నం కేసును నమోదు చేశారు. సునీల్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి మొదటి నుంచే వంశీ పాత్రపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో కీలక ఆధారాలు లభించడంతో, హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు మాచవరం పోలీసులు వెల్లడించారు. ఈ కేసు నమోదు తర్వాత నుంచి వల్లభనేని వంశీ పోలీసుల అందుబాటులోకి రాలేదు. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు. వంశీపై కేసు నమోదు కావడం, వెంటనే ఆయన కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను పెంచుతోంది. గతంలోనూ వివాదాస్పద అంశాల్లో ఆయన పేరు వినిపించిన నేపథ్యంలో ఈ తాజా పరిణామం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉంటే.. గతంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వంశీ, వైసీపీ కీలక నేతలు దాడి చేశారు. ఈ కేసులో సత్యవర్ధన్ ప్రధాన సాక్షిగా ఉన్నారు. ఈ కేసు బయటకు రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులోనే ఆయన జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదల అయ్యారు. మాచవరం పోలీసులు వంశీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆయనకు సంబంధించిన సన్నిహితులు, అనుచరులపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వంశీ దేశంలోనే ఉన్నారా లేక ఇతర ప్రాంతాలకు వెళ్లారా అనే అంశంపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు ఎంతటి రాజకీయ నేపథ్యం కలిగి ఉన్నా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు.

# సమన్వయ లోపం వల్లే దుర్గ గుడిలో ఘటన




**అమరావతి, డిసెంబర్ 30:** విజయవాడలోని దుర్గగుడిలో కరెంట్ సరఫరా అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. దుర్గ గుడిలో 15 నిమిషాల పాటు కరెంట్ నిలిచిపోవడంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించానని చెప్పారు. ఈ అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో మాట్లాడినట్లు వివరించారు. కరెంట్ నిలిచిపోవడంపై ఆ రోజే అధికారులను మందలించినట్లు పేర్కొన్నారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించానని తెలిపారు. ఈ ఘటనలో తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పునరుద్ఘాటించారు. ఇంతకీ ఏం జరిగిందంటే. దుర్గ గుడి దేవస్థానం రూ. 3.08 కోట్ల విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. బిల్లులు చెల్లించాలంటూ దేవస్థానం ఉన్నతాధికారుల దృష్టికి విద్యుత్ శాఖ సిబ్బంది తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 27వ తేదీ శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ దేవాలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతోపాటు అమ్మవారికి నైవేద్యం సమర్పించే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. దీంతో భక్తులతోపాటు ఆలయం సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆలయ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని విద్యుత్, దేవాదాయ శాఖ మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. మరోవైపు దుర్గ గుడిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై కొందరు రాజకీయం చేసేందుకు యత్నించారు. దాంతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌పై విధంగా స్పందించారు.

# వాటి కోసం ఒక యుద్ధమే చేశాం: సీపీ రాజశేఖర్ బాబు




**విజయవాడ, డిసెంబర్ 30:** వచ్చే యేడాది లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికను సిద్ధం చేశామని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు వెల్లడించారు. మంగళవారం విజయవాడ సిటీ కమిషనరేట్‌లో 2025 ఏడాదిలో జరిగిన నేరాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ ఏడాది పోలీసు పరంగా ప్రజలకు అనేక సేవలు అందించామని చెప్పారు. 2024లో 11,937 నేరాలు నమోదు అయితే.. 2025లో 9,503 నేరాలు జరిగాయని.. అంటే గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 21శాతం క్రైం తగ్గించామన్నారు. ఈ ఏడాది అంటే.. 2025 తమకు చాలా ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. సీసీ టీవీల ఏర్పాటు కోసం ఒక యుద్ధమే చేశామని తెలిపారుఎవిడెన్స్ బేస్ పోలీసింగ్. సురక్ష పేరు పెట్టి ఒకే సారి వెయ్యి కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆ తరువాత అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చామని వివరించారు. ఎవిడెన్స్ బేస్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా పది వేల సీసీ కెమెరాలు పబ్లిక్ ప్లేస్‌ల్లో పెట్టడం ఒక రికార్డు అన్నారు. అందుకు సహకరించిన సురక్ష సభ్యులు, ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో సైతం కెమెరాలు పెట్టామన్నారు. అస్త్రం ద్వారా ట్రాఫిక్. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను నియంత్రించామని స్పష్టం చేశారు. అస్త్రం ద్వారా ట్రాఫిక్‌ను పూర్తిగా కంట్రోల్ చేశామన్నారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామన్నారు. విజయవాడ చరిత్రలో ఎప్పుడూ క్రైం తగ్గదని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది.. చాలా విభాగాల్లో క్రైం రేట్‌ను తగ్గించామన్నారు. నార్కోటిక్, ఎకనామిక్ అఫెన్స్ కేసులు మాత్రమే ఈసారి పెరిగాయని తెలిపారు. వచ్చే యేడాది కూడా వీటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీస్ పనితీరుకు నిదర్శనం. సైబర్ క్రైం తగ్గినా... నగదు నష్టం ఎక్కువగానే ఉందన్నారు. వివిధ రకాల దొంగతనాల్లో మర్డర్ గెయిన్ ఒకటి పెరిగిందని వివరించారు. మిగిలిన వాటిలో కేసులు సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రికవరీల్లో కూడా 80.70 శాతం ఉండటం ఒక రికార్డు.. 2024 లో 52 శాతం మాత్రమే రికవరీ ఉందన్నారు. కన్వెన్షన్ కూడా చాలా మందికి పడటం తమ పోలీసు పని తీరుకు నిదర్శనమని తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇరవై శాతం తగ్గాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుంది వారే. హెల్మెట్, సీటు బెల్ట్ పై అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. వచ్చే ఏడాది ఈ ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గించేలా చర్యలు చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో టూ వీలర్ల వాళ్లే అధికంగా మరణిస్తున్నారని వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ వాడాలంటూ ప్రజలకు ఆయన సూచించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసుల గొప్పతనం. హిట్ అండ్ రన్ కేసులు 328 ఉంటే... 238 మందికి న్యాయం చేసేలా చర్యలు తీసుకన్నామన్నారు. దేశంలోనే ఇది మూడో స్థానంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ గొప్పత నంగా భావిస్తున్నామని తెలిపారు. సైబర్ క్రైం లో రూ. 9.54 కోట్లు సీజ్ చేశామని వివరించారు. నార్కోటిక్ కేసుల్లో పిట్ యన్డీపీఎస్ కింద 22 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాష్ట్రంలో రిగా మనమే ఈ సెక్షన్ కింద కేసు పెట్టామని గుర్తు చేశారు.

# శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం
## వారికి ఉచిత స్పర్శదర్శనం



**నంద్యాల, డిసెంబరు 30:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ పాలక మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనులకు ఉచితంగా స్పర్శ దర్శనం అందించే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక దర్శనంలో భాగంగా సుమారు 100 మంది చెంచు గిరిజనులు మల్లికార్జునస్వామిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా చెంచు గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీశైలం అరణ్య ప్రాంతంలో నివసించే చెంచులు ఆదికాలం నుంచి ఈ క్షేత్రానికి సంరక్షకులుగా, సేవకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. వారి సంప్రదాయాలు, ఆచారాలకు గౌరవంగా ఆలయ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకోవడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు మాట్లాడారు. చెంచు గిరిజనులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఒకరోజు వారికి ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఇటీవల నిర్వహి ంచిన ఆలయ మొదటి పాలక మండలి సమావే శంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో చెంచు గిరిజనులు ఈ అవకాశాన్ని దేవుడి వరంగా భావిస్తూ, దేవస్థానం పాలకుల కు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇంతకాలంగా ఉన్న కోరిక నెరవేరిందని భావోద్వేగంగా స్పందించారు. శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలో చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం కావడం ఒక చారిత్రక నిర్ణయంగా నిలిచింది. ఇది సంప్రదాయానికి, సమానత్వానికి, గిరిజన సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో ఆలయ పాలక మండలి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# దేశంలోనే చంద్రబాబుది ప్రత్యేక స్థానం: ఎంపీ కేశినేని



**విజయవాడ, డిసెంబర్ 30:** సీఎం చంద్రబాబు నాయుడు చరిత్ర రాయాలంటే ఎన్ని పేజీలు అయినా సరిపోవని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు పేరుతో బాయన శేఖర్ బాబు రాసిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసేలా రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. సీఎంగా 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కూడా ఆయన పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ అబివృద్ధిలో చంద్రబాబు ప్రస్తావన లేకుండా చరిత్ర లేదన్నారు. ఎంత కోపం ఉన్నా.. ఎంత పని ఒత్తిడి ఉన్నా.. ముఖంలో కనిపించకుండా పని చేసే ఏకైక నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు జీవితమే పెద్ద చరిత్ర అని.. దేశంలోనే ఆయనది ప్రత్యేక స్థానమని చెప్పుకొచ్చారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని అనేక మంది ప్రధానులు కలలుగంటున్నారని.. చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి చూపిం చారని తెలిపారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేడు కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం కూడా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం అబివృద్ధి చెందాలన్నా, సంక్షేమం ముందుకు వెళ్లాలన్నా చంద్రబాబు వల్లే సాధ్యమని వెల్లడించారు. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయిన ఏపీని అన్ని విధాలా గాడి లోపెట్టిన దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. ఆయన బాట లో ఆయనతో కలిసి తామంతా పని చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు గురించి అందరూ తెలుసుకునేలా పుస్తకం రాసిన శేఖర్ ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# న్యూఇయర్ హద్దు దాటితే కఠిన చర్యలు



**విశాఖపట్నం, డిసెంబరు 30 :** నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పలు కఠిన ఆంక్షలను విధించింది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చినప్పటికీ, రాత్రి 12 గంటల వరకు మాత్రమే కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని విశాఖపట్నం సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బుల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు, అసాంఘిక చర్యలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు పాల్గొన్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోమని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరమంతా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో డ్రంకెట్కన్‌డ్రైవ్ పరీక్షలు, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తామని వెల్లడించారు. అతిగా మద్యం సేవించి వాహనం నడిపితే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైక్ సైలెన్సర్లతో హడావుడి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని వెంటనే అరెస్టు చేస్తామని తెలిపారు. అలాగే ఈ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలోని ఫ్లైఓవర్లను డిసెంబర్ 31వ తేదీ రాత్రి మూసివేస్తామని ప్రకటించారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. నగర భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని.. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిక్షణం మానిటరింగ్ కొనసాగిస్తామని వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించినా లేదా వాటి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడినా అరెస్టులు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ చర్యలు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు సాధ్యమవుతాయని తెలిపారు. నూతన సంవత్సరంలో " అనే ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వేడుకల పేరుతో ప్రాణాలకు ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విశాఖపట్నం సీపీ శంఖాబ్రత బాగ్చి కోరారు.

# ఏం డౌట్ వద్దు మళ్లీ వచ్చేది డీఎంకే పాలనే



**చెన్నై:** వచ్చే యేడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘనవిజయం సాధిస్తుందని, అదే సమయంలో రెండోమారు అధికారంలోకి రానున్న ద్రావిడ తరహా పాలన మహిళాభ్యుదయానికే అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్) పేర్కొన్నారు. తిరుప్పూరు జిల్లా పల్లడం మైదానంలో 'వెల్లుమ్ తమిళగ పెణ్‌గళ్' పేరుతో డీఎంకే మహిళా విభాగం పడమటి మం డల మహానాడు ఆ విభాగం అధ్యక్షురాలు, ఎంపీ కనిమొళి అధ్యక్షతన జరిగింది. ఈ మహానాడులో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ ఈ మహానాడుకు హాజరైన మహిళలను చూస్తుంటే మరోమారు డీఎంకేకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారనే భావన తనకు కలుగుతోందన్నారు. మహానాడును ఇంత గొప్పగా ఏర్పాట్లు చేపట్టిన తన సోదరి కనిమొళి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. రానున్నది మహిళా సంక్షేమ పాలన కనుకనే ప్రస్తుతం డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో తయారీ చేసే బాధ్యత కూడా కనిమొళికి అప్పగించానని తెలిపారు. రాష్ట్రంలో పెరియార్, అన్నాదురై వంటి మహాపురుషులు మహిళాభ్యుదయం కోసమే తీవ్రంగా పాటుపడ్డారని గుర్తు చేశారు. డీఎంకేకు ముందున్న జస్టిస్ పార్టీ తొలి సమావేశం 1914లో జరిగిందని, ఆ సమావేశంలో తొలిసారిగా ఓ మహిళ పాల్గొందని, ఆమే పేరే అలమేలు మంగతాయరమ్మాళ్ అని స్టాలిన్ తెలి పారు. 1949లో డీఎంకే ఆవిర్భావంలో సత్యవాణి ముత్తు వంటి మహిళా ప్రముఖులు కీలక పాత్ర పోషించారన్నారు. 1956లో అన్నాదురై పార్టీలో మహిళలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారని, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఆ విభాగానికి మరింత జవసత్వాలు కలిగించారని, అప్పటి నుండి డీఎంకేలో ఈ మహిళా విభాగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చదువులకు దూరంగా వంటింటికే పరిమితమైన మహిళలకు విముక్తి కలిగించింది డీఎంకే మాత్రమేనని, ప్రస్తుతం అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం మహిళలకు అమ లు చేస్తున్న పథకాలతో వారిలో ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కూడా తమ పార్టీకే దక్కుతుందన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ పాలకులు ఎల్లప్పుడూ మహిళా వ్యతిరేక ధోరణినే ప్రదర్శిస్తుంటారని, ఆ కారణంగా పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు అమలుకు నోచుకోకుం డా అణచివేసిందని స్టాలిన్ ఆరోపించారు. ఈ మహానాడులో మంత్రులు దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, సామినాధన్, ముత్తుసామి, కయల్‌విళి సెల్వరాజ్, ఎంపీలు తిరుచ్చి శివా, ఎ.రాజా, అందియూరు సెల్వరాజ్, మాజీ మంత్రి పొన్ముడి, సెంథిల్‌బాలాజీ, పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ఆర్ఎస్ భారతి, మహిళా విభాగం కార్యదర్శి హెలెన్ డేవిడ్‌సన్ తదితరులు పాల్గొన్నారు. కోయంబత్తూరు, తిరుప్పూరు, ఈరోడ్, నామక్కల్, కరూర్, నీలగిరి జిల్లాలకు చెందిన 35 నియోజకవర్గాల పరిధిలోని డీఎంకే మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు వేలాదిమంది ఈ మహానాడులో పాల్గొన్నారు.

# బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్ ఎటాక్



**బంగాల్ :** బంగాల్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. బీజేపీ నేతలను మహాభారతంలోని దుర్యోధన, దుశ్శాసన లాంటి పౌరాణిక పాత్రలతో పోల్చారు. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు చేయడానికి తృణమూల్ ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్?లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. బంకురా జిల్లాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ, అమిత్ షా నిప్పులు చెరిగారు. "శ"శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బంగాల్?కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుశాసన, దుర్యోధనలు ఇద్దరు కనిపిస్తారు. ఈరోజు వచ్చి మమతా బెనర్జీ భూమి ఇవ్వట్లేదని వారు చెబుతున్నారు. మరి పెట్రాపోల్?, అండాల్‌కు భూమిని ఎవరు ఇచ్చారు 14 ఏళ్ల క్రితం ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకోండి. ఈ సమయంలో బంకురాలో ఎంతో అభివృద్ధి జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించాం. ఇంకా కేవలం బంగాల్ నుంచే ఆక్రమణదారులు వస్తున్నారని అన్నారు. మరి అదే నిజమైతే పహల్గాంలో దాడులు చేసింది మీరేనా ఢిల్లీ ఉగ్రదాడి వెనుక ఎవరు ఉన్నారు."మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి'ఎస్ఐఆర్ వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు'"ఏఐ ఆధారంగా చేస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ ఒక పెద్ద మోసం. ఓటర్ జాబితాలో నుంచి నిజమైన ఒక్క ఓటర్?ను తొలగించినా ఎన్నికల సంఘాన్ని ముట్టడిస్తాం. ఎస్ఐఆర్ వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు. పత్రాలు వెరిఫికేషన్ పేరిట వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇలాంటి వేధింపులను బంగాల్ ప్రజలు సహించరు. బంగాల్?లో అధికారంలో వచ్చేందుకు బీజేపీని ప్రజలు అనుమతించరు. ఎన్నికల సమయంలో వారు బంగారు బంగాల్? చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇతర రాష్ట్రాల్లో బంగాలీ మాట్లాడుతుంటే దాడులు చేస్తున్నారు." అని మమతా బెనర్జీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా భయానికి, అవినీతికి పశ్చిమ బెంగాల్ గుర్తింపుగా మారిందన్న అమిత్‌షా వ్యాఖ్యలను మమతా తప్పుబట్టారు. 14 ఏళ్లలో బంగాల్‌లో నీటి సంక్షోభాన్ని పరిష్కారం చూపడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. 2026 ఎన్నికల్లో గెలిచి బంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై అధికార టీఎంసీ తీవ్రంగా మండిపడింది. మూడింట రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తామని నిరాధార ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కనీసం 50 సీట్ల మార్కును సైతం దాటదని టీఎంసీ సీనియర్ నేత బ్రత్య బసు జోస్యం చెప్పారు. షా పర్యటకుడిలా బంగాలకు వస్తూనే ఉంటారని, ఇలాంటి పర్యటనల వల్ల ఎలాంటి లాభం లేదని తెలిపారు. అంతకుముందు కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించిన షా, మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని దుయ్యబట్టారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అభిప్రాయపడ్డారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని, అక్రమ వలసదారులను బంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

# 2026 బంగ్లాదేశ్ ఎన్నికలు భారత్‌కు ఎందుకు అత్యంత కీలకం



**బంగ్లాదేశ్ :** అల్లర్లు, హత్యలు, ఆందోళనలతో అట్టుడుకున్న బంగ్లాదేశ్‌లో 2026 ఫిబ్రవరిలో పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికలు దక్షిణాసియాకే కాకుండా సరిహద్దు దేశం భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకం. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో భారత వ్యతిరేక శక్తులు పెట్రేగిపోతున్న వేళ ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మళ్లీ పునరావృతం చేస్తాయా బీఎన్‌పీ అగ్రనేత తారిక్ రెహమాన్ రాక భారత్‌కు ప్రయోజనమా లేక తారిక్ తల్లి ప్రధానిగా ఉన్నప్పటి వైరం పునరావృతం అవుతుందా ఇన్నాళ్లు సరిహద్దులో వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికల తర్వాత పక్కలో బల్లెంలా తయారవడానికి అవకాశాలు ఏ మేరకు ఉన్నాయి ఈ ఎన్నికలు ఎలా జరగాలని భారత్ కోరుకుంటోంది ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఎన్నికలు జరిగితే జరిగే పరిణామాలు ఏంటి భారత్‌కు జరిగే నష్టమేంటిగత 15 ఏళ్లపాటు అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, ఆమె పార్టీ అవామీ లీగ్‌ను ఎన్నికలకు దూరం చేయడం, ఇదే సమయంలో, 17 ఏళ్ల సుదీర్ఘ ప్రవాసం తర్వాత బీఎన్‌పీ అగ్రనేత తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్‌కు రావడం, మరోవైపు ఆ దేశంలో హిందువులు సహా మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తం కావడం, ఢాకాలో భారత వ్యతిరేక శక్తులు రెచ్చిపోతుండటం, ఇదే సమయంలో ఇండియాపై అవాకుచవాకులు పేలడం, ఇన్ని పరిణామాల నేపథ్యంలో మరో రెండు నెలల్లో జరగనున్న బంగ్లాదేశ్ ఎన్నికలు భారత్ కోణంలో ప్రాధాన్యతను సంతరించుకున్నా యి. భారత్ భయం ఇదే2026 ఎన్నికల్లో బంగ్లాదేశ్‌లో ఎవరు గెలుస్తారన్న దానికంటే, ఎలా విజయం సాధిస్తారనే అంశాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఒకవేళ ప్రజల మద్దతు ఉన్న పార్టీని పక్కన పెట్టి, వివాదాస్పదంగా ఎన్నికలు జరిగితే, కొత్త ప్రభుత్వానికి ప్రజల్లో పూర్తిస్థాయి మద్దతు ఉండదు. అటువంటి బలహీనమైన ప్రభుత్వం ప్రజా నిరసనలకు, మిలిటరీ జోక్యానికి లేదా చైనా వంటి ఇతర దేశాల ఒత్తిడికి తలొగ్గే అవకాశం ఉంటుందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాజకీయ అస్థిరతను ఆసరాగా చేసుకుని ఇస్లామిక్ అతివాద శక్తులు బలపడే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే జరిగితే సరిహద్దు భద్రతపై దీని ప్రభావం తప్పకుండా ఉంటుంది. ఈ అంశాలు మన దేశ భద్రతా ప్రయోజనాలకు నేరుగా ముప్పుగా మారే అవకాశముందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రశాంత ఎన్నికలే భారత్ ఆకాంక్ష బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తాజా పరిణామాలపై భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి రావడంపై భారత్ నిర్దిష్టమైన వైఖరిని కలిగి ఉంది. బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలకు తమ మద్దతు ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేసింది. ఆ దేశంలో ఎన్నికల పరిణామాలను తాము ఇదే దృక్పథంతో చూస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు వంటి మైనారిటీలపై అతివాద శక్తులు దాడి చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. యూనస్ తాత్కాలిక ప్రభుత్వంలో మైనారిటీలపై 2,900కు పైగా దాడులు, హత్యలు, భూముల ఆక్రమణలు వంటి దుశ్చర్యలు జరిగాయని పేర్కొంది. ఇలాంటి ఘటనలను మీడియా అతిశయోక్తులుగా గానీ, సాధారణ రాజకీయ హింసగా గానీ కొట్టిపారేయలేమని అభిప్రాయపడింది.

# దేశ రాజధాని గగనతలంపై సుదర్శన చక్ర



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో భద్రతకు సంబంధించి కేంద్రంలోని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.5,181 కోట్లతో స్వదేశీ సమీకృత గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థ ను కొనుగోలు చేయడానికి అనుమతించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఈ మేరకు జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 'సుదర్శన చక్ర' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలోని ముఖ్యమైన వీఐపీ-89 జోన్‌లో ఈ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు ఆ కథనం తెలిపింది. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ దేశ రాజధాని చుట్టూ 30 కి.మీ. పరిధిలోని గగనతలంలో ఎటువంటి ముప్పునైనా నిరోధించగలదని సదరు వర్గాలు తెలిపాయి. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ల వంటి ఆయుధాల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో మోదీ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసేలా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధాలను కొనుగోలుచేయడానికి రక్షణ శాఖ సోమవారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ గగనతల రక్షణ వ్యవస్థ కొనుగోలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది ఆగస్టు 15 ప్రసంగంలో గగనతల రక్షణ వ్యవస్థ గురించి ప్రకటించారు. 'సుదర్శన్ చక్ర' పేరుతో కీలక ప్రాంతాలను వైమానిక దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల కవచం, ప్రతిదాడి వ్యవస్థలను మోహరించనున్నట్లు తెలిపారు. దేశంలోని వ్యూహాత్మక, పౌర, జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల భద్రతే దీని లక్ష్యం. ఇందులో భాగంగా శత్రువులు ప్రయోగించే క్షిపణులు, యుద్ధ విమానాలను ముందుగానే గుర్తించి, కూల్చివేసే వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. అలాగే, సైబర్ దాడులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ఈ వ్యవస్థలో అనుసంధానిస్తారు. డీఆర్డీవో, సైన్యం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రం ఇప్పటికే సన్నాహకాలు ప్రారంభించింది. ఢిల్లీలో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత గగనతల భద్రతను పటిష్టం చేయాలని భారత్ నిర్ణయించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులకు దాయాది రగిలిపోయింది. సరిహద్దుల్లోని భారత సైనిక, వైమానిక స్థావరాలపై దాడులకు ప్రయత్నించగా.. వాటిని సైన్యం సమర్థవంతంగా అడ్డుకుంది. ఎస్-400 వంటి గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ వినియోగించింది. అంతేకాదు, పాక్‌పై ఎదురుదాడి చేసి, దాని మౌలిక వసతులు, సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. పాక్ నూర్ ఖాన్ ఎయిర్ బేస్ సహా కీలకమైన వ్యవస్థలను ధ్వంసం చేసింది.

# ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ చీఫ్ ఖలీదా జియా మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఖలీదా జియా మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఖలీదా జియా లేనిలోటును ధైర్యంతో అధిగమించే శక్తిసామర్థ్యాలను ఆమె కుటుంబానికి ఇవ్వాలని ఎక్స్ వేదికగా ప్రధాని దేవున్ని ప్రార్థించారు. బంగ్లా తొలి మహిళా ప్రధాని తన మాతృభూమి అభివృద్ధి కోసం, భారత్- బంగ్లా మధ్య సంబంధాల కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2015లో ఖలీదా జియాను కలిసిన నాటి ఫొటోలను మోదీ ట్వీట్?కు జత చేశారు."ఖలీదా జియా మృతి చెందారని తెలిసి నేను చాలా బాధపడ్డాను. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలందరికీ మా ప్రగాఢ సానుభూతి. ఈ నష్టాన్ని భరించే శక్తిని దేవుడు ఆమె కుటుంబానికి ప్రసాదించాలని కోరుకు ంటున్నా. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆ దేశ అభివృద్ధికి, రెండు దేశాల సంబంధాల బలోపేతానికి ఆమె చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. 2015లో ఢాకాలో ఆమెతో జరిగిన ఆత్మీయ సమావేశం ఇప్పటికీ గుర్తుంది. ఆమె దూరదృష్టి, వారసత్వం రెండు దేశాల సంబంధాలకు భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నాం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి"

# లోయలో పడిన బస్సు- ఏడుగురు మృతి



**ఉత్తరాఖండ్ :** ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భికియాసైన్-వినాయక్ రోడ్డులో ద్వారహత్ నుంచి రామ్‌నగర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఘటనాస్థలిలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్, కండక్టర్ సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం సమయంలో బస్సులో మొత్తం 19 మంది ప్రయాణికులు ఉన్నారు. మరణించిన వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. దాదాపు 12 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ దామీ సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందించారు. ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. "భికియాసైన్ నుంచి అల్మోరాలోని రామ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురికావడం విచారకరం. గాయపడిన క్షతగాత్రులను జిల్లా యంత్రాంగం సమీపంలోని ఆస్పత్రులకు తరలించింది. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించారు. ప్రమాదం గురించి, సహాయక చర్యలు గురించి నేను అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను"

# బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తి హత్య కాల్చి చంపిన సహోద్యోగి



**బంగ్లాదేశ్ :** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. తాజాగా మరో హిందూ వ్యక్తి హత్యకు గురయ్యాడు. మైమెన్‌సింగ్ జిల్లాలోని ఓ వస్త్ర కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న హిందూ కార్మికుడిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఈ ఘటన సోమవారం సాయంత్రం 6:45 గంటల సమయంలో మెహ్రాబారి ప్రాంతంలో ఉన్న లాబిబ్ గ్రూప్ ఫ్యాక్టరీ అయిన సుల్తానా స్వెటర్స్ లిమిటెడ్‌లో చోటు చేసుకుంది. బాధితుడిని ఫ్యాక్టరీలో అన్సార్ సభ్యుడిగా పనిచేస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)గా గుర్తించారు. నిందితుడు నోమన్ మియా (29) కూడా అదే యూనిట్‌లో అన్సార్ సభ్యుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భద్రతా విధుల్లో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తూ ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బుల్లెట్ గాయమైన బజేంద్రను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం రెండు వారాల్లో ఇది మూడో ఘటన కావడం గమనార్హం. డిసెంబర్ 18న భాలుకాలో హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్‌ను ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే. అంతకుముందు, ఓ హిందూ వ్యక్తి కూడా హత్యకు గురయ్యాడు. దాడులతో బంగ్లాదేశ్‌లోని హిందువుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# బడ్జెట్‌లోపే తేల్చాలి సీఎం మార్పుపై కర్ణాటక మంత్రి

**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు అంశంపై ఆ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర మంగళవారంనాడు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నాయకత్వం అంశంపై పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా వచ్చే ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సన్నాహకాలకు ముందే ఆ పని చేయాలని అన్నారు. నాయకత్వాన్ని మార్చాలా వద్దా అనేది కాంగ్రెస్ అధిష్టానమే నిర్ణయిస్తుందని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 'ఫిబ్రవరిలో బడ్జెట్ ప్రిపరేషన్ మొదలవుతుంది. అందుకు సుమారు నెలరోజులు పడుతుంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బడ్జెట్ రూపకల్పన అనేది ఉంటుంది. ఒకవేళ నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవాలనుకుంటే బడ్జెట్‌కు ముందే నిర్ణయం తీసుకోవాల్సి ఉటుంది' అని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కొందరు సీఎంగా పరమేశ్వరకు పగ్గాలు అప్పగించాలని డిమాండ్ చేయడంపై అడిగినప్పుడు, తనపై అభిమానంతోనే అలా అని ఉండవచ్చని, వాళ్లను అలా మాట్లాడవద్దని తానెలా చెప్పగలనని పరమేశ్వర ప్రశ్నించారు. ఎవరిని సీఎం చేయాలి? ఎప్పుడు చేయాలి? నాయకత్వం మార్పు చేపట్టాలా? వద్దా? అనే అంశాలన్నీ పార్టీ అధిష్టానమే నిర్ణయిస్తుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన పరమేశ్వర గత నెలలో తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానని చెప్పారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను సీఎం చేయాలని కర్ణాటక కాంగ్రెస్‌లో ఒక వర్గం డిమాండ్ చేస్తోంది. ఆ డిమాండ్‌ను అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటే పార్టీ సీనియర్ దళిత నేతల్లో పరమేశ్వర కూడా ఉన్నారు.

# ఈ తరహా ఆండ్రాయిడ్ యాప్స్ తో జాగ్రత్త..

## ఫోన్ స్లో అవుతుంది, వ్యక్తిగత డేటాకూ ప్రమాదమే!

ఏదో ఒక కొత్త తరహా యాప్ వస్తుంటుంది. మనం ఇన్ స్టాల్ చేస్తూ వెళుతుంటాం. దీనివల్ల చాలా సమస్యలు ఎదురవుతాయి. ఫోన్ పనితీరు దెబ్బతినడంతోపాటు మన వ్యక్తిగత అంశాలూ ప్రమాదంలో పడతాయి. మన బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వంటివీ పరుల పాలయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల కొన్ని రకాల యాప్ లకు దూరంగా ఉండడమే ఉత్తమం. గూగుల్ ప్లేస్టోర్ లో రోజూ కొన్ని వేల సంఖ్యలో కొత్త యాప్ లు పుట్టుకొస్తున్నాయి. అందువల్ల అన్నింటినీ గూగుల్ సంస్థ ట్రాక్ చేయలేదు. ఒక వేళ వినియోగించాల్సి వచ్చినా.. కాస్త పేరున్న, రక్షణపరంగా ఉత్తమమైనవిగా రేటింగ్ ఉన్న వాటిని ఇన్ స్టాల్ చేసుకోవడం బెటర్. మరి ఎలాంటి యాప్ లతో ప్రమాదం, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలో చూద్దాం... వాతావరణ (వెదర్) వివరాల యాప్స్ తో ప్రమాదం ఉష్ణోగ్రతలు, వర్షం పడే అవకాశాలు, గాలిలో తేమ వంటి వివరాలు కచ్చితంగా అందిస్తామంటూ చాలా రకాల యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొన్ని ప్రఖ్యాత యాప్ లు మినహా మిగతావన్నీ ఫోన్ పనితీరును దెబ్బతీసేవేనని, వాటితో భద్రతకూ ముప్పు ఉంటుందని టెక్నాలజీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల యాప్స్ లో అంతర్గతంగా ట్రోజాన్లు అనే వైరస్ లు ఉంటున్నాయి. మనం యాప్ ను ఇన్ స్టాల్ చేసేటప్పుడే లొకేషన్, మెస్సెజెస్, కాల్ లాగ్ డేటా వంటి చాలా రకాల పర్మిషన్లు అడుగుతుంటాయి. మనం పర్మిషన్ ఇచ్చేయడం తో అవి డేటాను సేకరిస్తూ, హ్యాకర్లకు చేరవేస్తుంటాయి. అందువల్ల మనకు అంతగా వాతావరణ వివరాలు తెలుసుకోవాలనుకుంటే నేరుగా ఫోన్ లోని ఏదైనా ఇంటర్నెట్ బ్రౌజర్ లో సులువుగా తెలుసుకునే అవకాశం ఉంది. సోషల్ మీడియా యాప్స్ తో ఫోన్ స్లో ఇప్పుడంతా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ట్వీటర్ వంటి ఎన్నో సోషల్ మీడియా అకౌంట్లను వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఫోన్లో వాటన్నింటి యాప్స్ ను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. అయితే ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ తో భద్రతా పరమైన ప్రమాదం పెద్దగా లేకపోయినా వాటి వల్ల ఇతర సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఫేస్ బుక్ వంటి యాప్స్ చాలా ఎక్కువ మెమరీని వినియోగించుకుంటూ, ఎక్కువ మొత్తంలో బ్యాటరీని వినియోగించుకుంటూ ఉంటాయి. సోషల్ మీడియా యాప్స్ నిరంతరం బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూ.. ఇంటర్నెట్ కు కనెక్ట్ అవుతూ.. డేటా సింక్రనైజేషన్ కు ప్రయత్నిస్తాయి. దీనివల్ల ఫోన్ బాగా స్లో అవుతుంది. తక్కువ ప్రాసెసర్, ర్యామ్ సామర్థ్యమున్న ఫోన్లు అయితే వీటి వల్ల తరచూ ల్యాగ్ అవుతూ ఉంటాయి కూడా. మన వినియోగించేవి మినహా అవసరం లేని సోషల్ మీడియా యాప్స్ ను వెంటనే ఫోన్ లోంచి తొలగించడం చాలా బెటర్. ముఖ్యంగా ఫేస్ బుక్ యాప్ చాలా ఎక్కువగా డేటాను కూడా వినియోగించుకుంటుంది. దాని బదులుగా నేరుగా క్రోమ్ వంటి ఇంటర్నెట్ బ్రౌజర్ ను ఇన్ స్టాల్ చేసుకుని దానిలో ఫేస్ బుక్ ను వినియోగించడం బెటర్. దీనివల్ల డేటా తక్కువగా వినియోగం అవడంతోపాటు ఫోన్ కూడా చాలా వేగంగా పనిచేస్తుంది. ఫోన్ ఆప్టిమైజర్ యాప్ లు దండగస్మార్ట్ ఫోన్ లో



జంక్ ఫైల్స్ ను, అనవసరపు డేటాను, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను తొలగించి.. ఫోన్ లో మెమరీని ఫ్రీ చేస్తామని, వేగంగా పనిచేసేలా చేస్తామని పేర్కొంటూ ఎన్నో రకాల యాప్ లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాస్తవంగా చెప్పాలంటే అలాంటి యాప్ ల వల్ల ఎలాంటి ఉపయోగ మూ లేదు. పైగా ఫోన్ స్లో అవడంతో పాటు మన వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఎక్కువ. అంతేగాకుండా వాటి వల్ల అనవసరపు యాడ్స్ ను భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా ఆండ్రాయిడ్ ఫోన్లలో కస్టమ్ ఆపరేటింగ్ సిస్టం వస్తోంది. అంటే ఫోన్ తయారీదారులే ఫోన్ కు తగినట్లుగా ఆ ఫోన్ మెరుగ్గా పని చేసేలా ఆండ్రాయిడ్ లో మార్పులు చేసి అందజేస్తు న్నారు. అలాంటివాటిలోనే ఇన్ బిల్ట్ గా డేటా క్లీనింగ్, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను క్లోజ్ చేయడం వంటి ఆప్షన్లు ఉంటున్నాయి. గూగుల్ ప్లే స్టోర్ లో అత్యధిక రేటింగ్ ఉన్న క్లీన్ మాస్టర్, డీయూ బ్యాటరీ డాక్టర్ సహా అన్ని రకాల ఆప్టిమైజర్ యాప్ లు కూడా ఫోన్ పనితీరు మందగించేలా చేస్తాయని ఇప్పటికే టెక్నాలజీ నిపుణులు నిర్ధారించారు. ఆప్టిమైజర్ యాప్ లు వినియోగించడానికి బదులుగా.. కొద్ది రోజులకోసారి ఫోన్ లోని డేటాను బ్యాకప్ తీసుకుని, ఫోన్ ను ఫ్యాక్టరీ రీసెట్ చేయడం మేలు. దానివల్ల ఫోన్ చాలా వేగంగా పనిచేస్తుంది. స్మార్ట్ ఫోన్ లో ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లతో సమస్యలు మనం స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసినప్పుడు ఇన్ బిల్ట్ గా ఇంటర్నెట్ బ్రౌజర్లు వస్తుంటాయి. అవి చాలా వరకు పాపులర్ కాకపోవడంతోపాటు చాలా స్లోగా పనిచేస్తుంటాయి. ఫోన్ లో ఏదైనా ఇంటర్నెట్ లింక్ ను క్లిక్ చేయగానే దాదాపుగా ఇన్ బిల్ట్ గా వచ్చిన బ్రౌజర్ లో ఓపెన్ అయ్యేలా సెట్టింగ్ ఉంటుంది. అయితే ఏ బ్రౌజర్ తో ఓపెన్ చేయాలనే ఆప్షన్ కూడా వస్తుంటుంది. అందువల్ల సెట్టింగ్స్ లో డీఫాల్ట్ ఇంటర్నెట్ బ్రౌజర్ ను మార్చుకుంటే బెటర్. ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లు పాత వెర్షన్లకు సంబంధించినవి అయి ఉంటాయి. వాటిల్లో సెక్యూరిటీ లోపాలు ఉండే అవకాశాలు ఎక్కువ. అందువల్ల మన డేటా హ్యాకర్లు, మాల్ వేర్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. పేరులేని సంస్థల యాంటీ వైరస్ లతో ప్రమాదం మన స్మార్ట్ ఫోన్ ను వైరస్ లు, ట్రోజాన్లు, మాల్ వేర్ల నుంచి రక్షించుకునేందుకు యాంటీ వైరస్ యాప్ లను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. గూగుల్ ప్లే స్టోర్ లో కొన్ని వందల రకాల యాంటీ వైరస్ యాప్ లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా వరకు ఊరూ పేరులేని సంస్థలకు చెందిన యాప్ లే. ఆకర్షణీయమైన లోగోలు, పేర్లతో ఉండే ఈ యాంటీ వైరస్ యాప్ లతో ప్రమాదం చాలా ఎక్కువ. అలాంటి వాటిల్లో ట్రోజాన్లు ఉంటాయి. అవి మన ఫోన్ లోని సమాచారాన్ని, వ్యక్తిగత డేటాను తస్కరిస్తాయి. కొందరు హ్యాకర్లు ఆకర్షణీయమైన పేర్లతో, లోగోలతో యాంటీ వైరస్ సాఫ్ట్ వేర్లను తయారు చేసి గూగుల్ ప్లేస్టోర్ లో పెడుతున్నారు. వాటిని డౌన్లోడ్ చేసుకున్నారో అంతే సంగతి. కాస్పర్ స్కీ, అవిరా, ఏవీజీ, అవాస్ట్, మెకఫీ వంటి ఏదైనా ప్రముఖ సంస్థకు చెందిన యాంటీ వైరస్ ను మాత్రమే వినియోగించడం బెటర్. ఇటీవల గూగుల్ సంస్థ ప్లేప్రొటెక్ట్ పేరుతో యాంటీ వైరస్, ట్రోజాన్ స్కానర్ ను తీసుకువచ్చింది. ఏదైనా యాప్ ను డౌన్ లోడ్ చేసుకునే ముందు ప్లే ప్రొటెక్ట్ అప్రూవ్ ఉందా లేదా చూడాలి. అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో జాగ్రత్త కేవలం ఇంటర్నెట్ ను బ్రౌజ్ చేయడంతోపాటు వీడియోలు, ఆడియోను నేరుగా స్ట్రీమ్ చేయడం వంటి అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో చాలా సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి యాప్ లకు మన ఫోన్ కు సంబంధించిన చాలా పర్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. దానివల్ల ఈ యాప్ ల ద్వారా కీలకమైన వ్యక్తిగత డేటా, కాల్ డేటా, ఎస్సెమ్మెస్ లు వంటి సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఎక్కువ. దీనితోపాటు ఇలాంటి యాప్ లలో విపరీతంగా యాడ్స్ వస్తుంటాయి. దాని వల్ల మన డేటా వేస్ట్ కావడమే కాకుండా.. ఫోన్ చాలా స్లో అవుతూ ఉంటుంది. అటు ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడానికి, ఇటు స్ట్రీమింగ్ కు ఉపయోగపడే యాప్ లను వినియోగించకపోవడం చాలా బెటర్. దానికి బదులుగా విడిగా స్ట్రీమింగ్ కు వినియోగించే.. మంచి సంస్థల యాప్ లను ఉపయోగించాలి. ర్యామ్ ఇంప్రూవ్ మెంట్ యాప్స్ తో లాభం సున్నా.. మీ ఫోన్ లో ర్యామ్ ను పెంచుతామంటూ కొన్ని రకాల యాప్స్ గూగుల్ ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్నాయి. వేరే ఇతర యాప్ లను ఉపయోగించినప్పుడు, వెబ్సైట్లు బ్రౌజ్ చేస్తున్నప్పుడు ఇలాంటి యాప్ లకు సంబంధించిన ప్రకటనలు కనిపిస్తూ.. ఇన్ స్టాల్ చేసుకునేలా ఊరిస్తుంటాయి. వాస్తవానికి ఇలాంటి యాప్ లు కేవలం ఆప్టిమైజర్లు మాత్రమే. అవి ఫోన్ లో క్యాచీని, ఇతర తాత్కాలిక ఫైళ్లను క్లీన్ చేస్తాయంతే. అంతేతప్ప వాటితో ఫోన్ లో ర్యామ్ పెరగడం వంటివేవీ ఉండవు. అసలు ఫోన్ లో ఇచ్చిన ర్యామ్ కు మించి సామర్థ్యాన్ని పొందడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ఇలాంటి యాప్స్ కేవలం యాడ్స్ (ప్రకటనల) ద్వారా డబ్బు సంపాదించుకోవడానికి, మన ఫోన్ లోని డేటాను తస్కరించడానికి మాత్రమే తయారు చేస్తుంటారు. లై డిటెక్టర్లు పనిచేయవు.. అవి జస్ట్ ఫర్ ఫన్ మన వాయిస్ ను బట్టి మనం నిజం చెబుతున్నామో, అబద్ధం చెబుతున్నామో చెప్పగలమంటూ గూగుల్ ప్లేస్టోర్ లో కొన్ని రకాల యాప్స్ ఉన్నాయి. అవేవీ వాస్తవానికి లై డిటెక్టర్ గా పని చేయలేవు. కేవలం సరదా కోసం రూపొందించేవి మాత్రమే. ఇది తెలిసి కూడా కొందరు సరదాగా అలాంటి యాప్స్ ఇన్ స్టాల్ చేస్తుంటారు. వీటివల్ల సరదా ఏమోగానీ మన ఫోన్ పనితీరు దెబ్బతింటుంది. సాధారణం గా ఇలాంటి ఫన్నీ యాప్స్ కు మన ఫోన్ లోని కాంటాక్టులు, ఎస్సెమ్మెస్ లు, లొకేషన్ వంటి వ్యక్తిగత వివరాల పర్మిషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. అయినా ఇలాంటి ఏదైనా యాప్ ఇన్ స్టాల్ చేస్తున్నప్పుడు అలాంటి పర్మిషన్లు అడిగితే.. దానిని ఇన్ స్టాల్ చేయకుండా ఉండటమే బెటర్. లేకుంటే మన వ్యక్తిగత సమాచారం ఇతరుల పాలవుతుంది.

# పాము - ముంగిస శత్రుత్వం నిజమేనా, పాము కాటేసినా ముంగిస చనిపోదా?

పాములు, ముంగిసల గొడవ గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇవి రెండూ భారత్‌లో తరచూ కనిపించే జీవులే. అయితే, ఈ రెండింటి పోరాటంపై ప్రజలకు విపరీతమైన ఆసక్తి కూడా. పాము, ముంగిసల మధ్య జరిగే పోరాటాన్ని భారత ఉపఖండంలోని అనేక పురాతన గాథలు, ఇతిహాసాలు, ఆధునిక కథల్లోనూ వివరించారు. వీటి మధ్య శత్రుత్వం గురించి మనం చాలా కథలు విన్నాం. అయితే, పాము, ముంగిస గొడవపడితే ముంగిస గెలుస్తుందా? ఒకవేళ ఈ గొడవలో పాము ముంగిసను కాటేస్తే? అయినా, ఆ ముంగిస ఎందుకు చనిపోదు? ముంగిస పిల్లలను పాములు తింటాయని, అందుకే వాటి మధ్య శత్రుత్వమని చెబుతారు. పాములు తమ పిల్లలను చంపేస్తాయని ముంగిసలు భయపడతాయి. అందుకే, పామును చూడగానే ఆడ ముంగిస దాడి చేస్తుంది. అయితే, పరిమాణం పెద్దగా ఉండే ముంగిసల వంటి వాటిని కొండచిలువలు మాత్రమే మింగగలవని నిపుణులు చెబుతున్నారు. ఇతర పాములు బల్లులు, కప్పలు, ఎలుకల వంటి వాటిని తింటాయి. ముంగిసకు ఇతర పాముల నుంచి ఎక్కువగా ప్రమాదం ఉండదు. కానీ, పాములకు ముంగిస నుంచి ప్రమాదం ఉంటుంది. ముంగిసల ప్రవర్తనపై డాక్టర్ రష్మీ శర్మ 'స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ మంగూస్' అనే పరిశోధనా పత్రం రాశారు. అందులో "ముంగిసలు ప్రధానంగా పగటిపూట చురుగ్గా ఉంటాయి. అవి విషపూరిత పాములతో పోరాడి, వాటిని చంపుతుంటాయి. చురుకుదనమే ముంగిసలకు గొప్ప బలం" అని రష్మీ శర్మ అందులో రాశారు "ముంగిసలుఎక్కువగా గుంపులుగా ఉంటాయి. ప్రతీ గుంపులో 6 నుంచి 40 వరకు ముంగిసలు ఉంటాయి. ఈ గుంపులో ఏ ముంగి స బలంగా ఉంటే (ఆడదైనా, మగదైనా) అది ఆ గుంపు లీడర్‌గా ఉంటుంది. గుంపులోని ప్రతి ముంగిసకు ఒక నిర్దిష్టమైన పని ఉంటుంది"



అని పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు. "కొన్ని ముంగిసలకు వాటిచుట్టూ పొంచివున్న ముప్పులను పర్యవేక్షించే బాధ్యత అప్పగిస్తాయి. సమయాన్ని బట్టి వాటి పని కూడా మారుతుంటుంది. ముంగిసలకు చాలా పదునైన ముక్కుతోపాటు చెవులు, కళ్లు చురుగ్గా ఉంటాయి" అని రష్మీ శర్మ తన పరిశోధన పత్రంలో వివరించారు. ముంగిసను పాము కాటేస్తే? విషపూరితమైన పాములు, కోబ్రాలను కూడా ఎదుర్కొని ముంగిసలు ఎలా పోరాడగలుగుతాయి? కొన్నిరకాల ముంగిసలు అత్యంత విషపూరితమైన, ప్రమాదకరమైన పాముల నుంచి తమను తాము రక్షించుకోగలవు. పాము విషంలో సాధారణంగా వేగంగా ప్రభావం చూపే ఆల్ఫా-న్యూరోటాక్సిన్ ఉంటుంది. విషం శరీరంలోకి వెళ్లాక నాడీ వ్యవస్థ నుంచి వచ్చే సందేశాలను ఆల్ఫా-న్యూరోటాక్సిన్ బ్లాక్ చేస్తుంది. ఇది పక్షవాతానికి, చివరికి మరణానికి దారితీస్తుంది. కానీ, ముంగిస శరీరానికి పాము విషంతో పోరాడే అద్భుత సామర్థ్యం ఉంది. వాటి శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ రిసెప్టార్ (గ్రాహకం )లో జరిగే మార్పులు, వాటి కండరాలకు సందేశాలు చేరేలా చేస్తాయి. కాబట్టి, పాము కాటేసినా ముంగిస తన ప్రాణాలను కాపాడుకోగలదు. దీనర్థం, పాము కాటు వేసినా ముంగిసకు ఏమీ కాదని కాదు. భారీ విష సర్పం, లేదా అత్యంత విషపూరితమైన పాము ముంగిసను చంపగలదని, భారీ మొత్తంలో విషం ముంగిస శరీరంలోకి వెళ్తే చనిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పోరాటంలో అనుభవంలేని ముంగిస కూడా పాముపై గెలవగలదు. కానీ, కోబ్రాతో ముంగిస పోరాటం చాలా భయానకంగా ఉంటుంది. స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ ముంగూస్' పరిశోధనా పత్రం దీని గురించి వివరించింది. "ముంగిస శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ గ్రాహకాల కారణంగా పాము విషం దాని శరీరాన్ని ప్రభావితం చేయదు. అయితే, అవి సాధారణంగా కోబ్రా వంటి అత్యంత విషపూరిత పాములతో పోరాడవు. అవి కోబ్రా మాంసాన్ని ఇష్టపడవు." పాములు, ముంగిసల ను సాధారణంగా ఒకదానికొకటి శత్రువులుగా చెబుతారు. అయితే, ముంగిసలు క్షీరదాలు. బ్రిటానికా ప్రకారం.. ముంగిసలు ప్రధానంగా ఆఫ్రికా, దక్షిణాసియా, దక్షిణ ఐరోపాలో కనిపిస్తుంటాయి. ముంగిసలకు ఎక్కువగా నేల బొరియల్లో, చెట్ల తొర్రల్లో నివసిస్తాయి. చిన్నచిన్న క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు, జంతువుల గుడ్లు, పండ్లు ముంగిసకు ప్రధాన ఆహారం. ముంగిసలకు పాము తల అంటే ఇష్టం. ముంగిస ఎంత శక్తితో దాడి చేస్తుందంటే, ఆ దెబ్బకు పాము తల ఛిద్రమవుతుంది. ముంగిస చాలా చురుకైన జీవి కావడంతో, దాడి చేయడానికి ధైర్యం చేస్తుంది. ముంగిస దాడి చాలా తీవ్రంగా ఉంటుంది, కొన్నిసార్లు ఒక్క దెబ్బకే పాము చనిపోతుంది. పాముల సంఖ్యను అదుపులో ఉంచడానికి ముంగిసలు సాయపడతాయి. కొంతమంది ముంగిసలను పెంపుడు జంతువులుగా కూడా పెంచుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల ముంగిసలు ఉన్నాయి. భారతదేశంలో కనిపించే ప్రధాన జాతి 'బూడిద రంగు ముంగిస (ఇండియన్ గ్రే ముంగూస్)'. ఇదికాకుండా చారల ముంగిస ఎక్కువగా కనిపిస్తుంది. ఆఫ్రికాలో పొడవాటి తోక కలిగిన ముంగిస, కంగారూ ముంగిసలు కనిపిస్తాయి.

# చిన్న వయసులోనే విజయం సాధించవచ్చు..!

## ప్రతి వ్యక్తి తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు..!

మహాభారతంలో మహాత్మా విదురది ఒక గొప్ప పాత్ర. ధర్మం, నీతి, రాజకీయాలలో అత్యున్నత జ్ఞానంతో ఉన్న విదురని ప్రతి ఒక్కరూ గౌరవించారు. వారికి దాసీ పుత్రుడైనా వారి ధర్మం, నీతి, విజ్ఞానంతో గౌరవాన్ని సంపాదించారు. ధృతరాష్ట్రునితో వారు చేసిన సంభాషణను విదుర నీతి అంటారు. ఇందులో ధర్మం, వ్యక్తిగత జీవితం, రాజకీయాల గురించి చాలా ముఖ్యమైన విషయాలు చెప్పబడ్డాయి. ఈ నీతులను పాటించే వారికి జీవితంలోని అనేక విషయాలలో లోతైన అవగాహన కలుగుతుంది. వారు వివిధ రంగాలలో విజయం సాధిస్తారు.

### విజయానికి మార్గం

మహాత్మా విదుర నీతి ప్రకారం కష్టపడటమే విజయానికి మూలము. క్రమశిక్షణతో కష్టపడే వ్యక్తి ఎప్పటికైనా విజయాన్ని సాధిస్తాడు. ఈ క్రమంలో ప్రతి సవాలునూ ధైర్యంగా ఎదుర్కొనే



సామర్థ్యం కలిగిస్తాయి. కానీ ఆలస్యం లేదా పనులను వాయిదా వేసే అలవాటు వ్యక్తిని విజయానికి దూరం చేస్తుంది. క్రమంగా నిర్లక్ష్యం చేసే స్వభావం వ్యక్తిని నిరుపయోగంగా మార్చేస్తుంది.

### కొత్త విషయాలు

విదుర నీతి ప్రకారం వ్యక్తి నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని చెప్పబడింది. నిరంతరం నేర్చుకోవడం వ్యక్తికి విజయం సాధించడానికి అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంచుతుంది. ఈ విధంగా విద్య, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు జీవితంలో ప్రతి రంగంలో విజయం పొందుతారు. ఈ అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలి. ఎందుకంటే అది మనలోని అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

### నైపుణ్యాలు

విదురుడి మాటల ప్రకారం ప్రతి ఒక్కరికీ తమకు తగిన నైపుణ్యాలు తెలుసుకోవాలి. నైపుణ్యాలను సరిగ్గా అర్థం చేసుకోకపోతే మన శక్తిని వృథా చేయడమే కాకుండా దాని వినియోగంలో కూడా విఫలమవుతాం. చిన్న వయసులోనే తన జ్ఞానం, నైపుణ్యాలను గుర్తించేవారు ఎంతో వేగంగా విజయం సాధిస్తారు. ఈ అవగాహన వ్యక్తిని నైపుణ్య పరంగా మెరుగులు దిద్దడానికి దోహదపడుతుంది.

# పానీ పూరీ... ఇంట్లోనే టేస్టీగా చేసుకోవచ్చు...

పానీ పూరీ అంటే ఎగిరి గంతేసేవారు ఎందరో. ముఖ్యంగా చిన్నారులు ఒకసారి రుచిచూస్తే రోజూ పానీ పూరి కావాలని మారాం చేస్తుంటారు. మరి చిన్నారులు అడిగితే పెద్దలు కాదనలేరు. కానీ, వీధి పక్కన కనిపించే బండ్ల వద్ద అపరిశుభ్రతే వారిని వద్దు అనేలా చేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు చక్కని పానీ పూరీ రుచి చూసేందుకు మరో మార్గం ఉంది. ఇంట్లో చేసుకోవడం. శుభ్రతకు శుభ్రత, రుచికి రుచి. మరి ఎలా చేసుకోవాలన్నది తెలుసుకోండి.



**పూరి కోసం కావాల్సినవి**

ఒక కప్పు సుజి (గోధుమ రవ్వ) లేదా ఆటా, మూడు టేబుల్ స్పూన్ల మైదా, పావు టీ స్పూను బేకింగ్ సోడా, అర టీ స్పూను ఉప్పు, బాగా వేయించేందుకు సరిపడా వంట నూనె.

**పానీ కోసం**

అర కప్పు చింతపండు గుజ్జు, రెండు కప్పుల నీరు, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర పొడి, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర, అర కప్పు కొత్తిమీర ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), మూడు పచ్చి మిరపకాయలు, ఒక కప్పు పుదీనా ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), ఒక టేబుల్ స్పూన్ కాలా నమక్ (ఉప్పులో ఒక రకం) సిద్ధం చేసుకోవాలి.

**స్టఫ్ కోసం (పూరీలో పెట్టేందుకు)**

రెండు బంగాళాదుంపలు, రెండు తరిగిన పచ్చి మిరపకాయలు, పరిమాణాన్ని బట్టి ఒకటి లేదా రెండు తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఒక టీ స్పూను వేయించిన జీలకర్ర పొడి, రుచి కోసం



కాస్తంత ఉప్పు, తరిగిన కొత్తిమీర అవసరం.

**పూరీ తయారీ విధానం**

ఒక పాత్ర తీసుకుని అందులో సుజి లేదా ఆటా వేసి, కాస్తంత ఉప్పు వేసి, వేడి నీరు పోసి బాగా కలిపిన తర్వాత 30 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత పిండిని చాలా చిన్న పరిమాణంలో ఉండలుగా చేసుకోవాలి. వీటిని పూరీల్లానే వత్తి, పొయ్యిపై వేడెక్కిన నూనెలో బంగారు వర్ణంలో వేయించుకోవాలి.

**పానీ తయారీ**

మిక్సర్ లో కొత్తి మీర, పుదీనా, పచ్చి మిరపకాయలు వేసి పేస్ట్ లా చేసుకోవాలి. దీనికి నీటిని కలుపుకోవాలి. తర్వాత పానీకి సంబంధించి ఇతర ముడి పదార్థాలను కూడా కలపాలి. మీ రుచికి అనుగుణంగా కొన్ని ఎక్కువ, తక్కువ వేసుకోవచ్చు.

**పూరీలోకి స్టఫ్ తయారీ**

బంగాళాదుంపలను ఉడకబెట్టి దించేయాలి. వీటిని గుజ్జుగా చేసి పొయ్యిపై పెనం పెట్టి కాస్తంత నూనె వేసి ఈ మిశ్రమంలో తరిగిన పచ్చి మిరపకాయలు, తరిగి ఉంచుకున్న ఉల్లిపాయ ముక్కలు వేయాలి. వేయించిన జీలకర్ర పొడి, ఉప్పు, కొత్తిమీర వేసి గరిటెతో కలియబెడుతూ వేడెక్కిన తర్వాత దించేయాలి. దీంతో స్టఫ్ రెడీ.

# జీవితంలో అనుసరించాల్సిన ముఖ్యమైన విషయాలు..!

## ఈ నాలుగు తప్పులు చేయకండి..!

గరుడ పురాణం అనుసరించడం వల్ల మన జీవన పద్ధతులు మెరుగుపడతాయి. ఇందులో చెప్పబడిన విషయాలు కర్మతో నిమిత్తం పెట్టుకుని ఉంటాయి. కర్మ ఆధారంగా మానవుడు మరణానంతరం ఎలా జీవించాలన్నది ఇందులో వివరిస్తారు. ఈ పురాణం జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించా లో చెప్పడం వల్ల మన జీవన విధానంలో మార్పులు తీసుకురావచ్చు. విష్ణువు నోటి నుండి వచ్చినట్లు చెప్పబడిన గరుడ పురాణంలో జ్ఞానం, నీతి, త్యాగం, తపస్సు, రహస్యాలు, పరలోక జీవితం వంటి అంశాలు పొందుపరచబడ్డాయి. ఈ పురాణంలో మానవుడు సంతోష కరమైన జీవితం గడపడానికి అనుసరించ వలసిన రహస్యాలు ఉన్నాయి. ఇందులోని విషయాలు జీవితంలో వచ్చే పెద్ద నష్టాలను ఎలా నివారించాలో సూచిస్తాయి. గరుడ పురా ణం ప్రకారం మనం కొన్ని ముఖ్యమైన సమస్య లను ముందుగానే గుర్తించి వాటిని నివారించవచ్చు. ఈ పురాణంలో నాలుగు ముఖ్యమైన అంశాలను వదలకుండా అనుసరించాలని సూచిస్తారు. వాటినిసగంలో వదిలిపెట్టకూడదట.

**అప్పు తీసుకోవడం**

ఎవరైనా డబ్బు అప్పుగా తీసుకుంటే త్వరగా చెల్లించడంలో ఆలస్యం చేయరాదు. తద్వారా అప్పు తిరిగి చెల్లించడం మాత్రమే కాకుండా స్నేహం లేదా సంబంధాలను కూడా కాపాడుకోవచ్చు. అప్పు సకాలంలో తిరిగి ఇవ్వకపోతే అది సంబంధాలకు తగినంత హాని చేస్తుంది.



**వైద్య చికిత్స**

ఏదైనా వ్యాధి కలిగినపుడు డాక్టర్ సూచించిన విధంగా మందులు పూర్తిగా తీసుకోవాలి. సగం మానేయడం వలన వ్యాధి మరింత తీవ్రమవుతుంది. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని గరుడ పురాణం హెచ్చరిస్తుంది.

**మంటలు**

చిన్న మంట కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ఒక చిన్న నిప్పు రవ్వ గనక మిగిలిపోతే అది తరువాత పెరిగి అన్నింటినీ బూడిద చేస్తుంది. అందుకే ఎక్కడైనా మంట ఉంటే దానిని పూర్తిగా ఆర్పివేయాలని గరుడ పురాణం చెబుతుంది.

**శత్రుత్వం**

శత్రువుతో ఉన్న విభేదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. శత్రుత్వాన్ని త్వరగా ముగించకపోతే భవిష్యత్తులో ఆ శత్రువు మరింత ప్రమాదకరంగా మారవచ్చు. శత్రువు చేసే హానిని ముందుగానే గుర్తించి శాంతియుత మార్గంలో పరిష్కారం కనుగొనడం ఉత్తమం.


గరుడ పురాణం ప్రకారం ఈ నాలుగు విషయాల్లో నిర్లక్ష్యం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుంది. అందుకే వాటిని సగంలో వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తగా అనుసరించాలని సూచించబడింది.

# జైస్వాల్‌కు దిమ్మతిరిగే షాక్




ఐపీఎల్ 2026 మినీ వేలం తర్వాత రవీంద్ర జడేజా, శామ్ కరన్, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ వంటి కీలక ఆటగాళ్లను దక్కించుకున్న రాజస్థాన్ రాయల్స్ జట్టు ప్రస్తుతం చాలా పటిష్టంగా కనిపిస్తోంది. అయితే, 2025 వరకు జట్టును నడిపించిన సంజు శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేయడంతో, జట్టు కెప్టెన్ ఎవరనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.జియో స్టార్‌తో మాట్లాడిన ఉతప్ప, రాజస్థాన్ బౌలింగ్ విభాగాన్ని ప్రశంసించారు. "రాజస్థాన్ రాయల్స్‌కు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్ వారి వద్ద 10 మంది ఫాస్ట్ బౌలర్లు ఉండటం. ఇది వారికి రకరకాల ఆప్షన్లను ఇస్తుంది. జైపూర్‌లోని ఎస్ఎంఎస్ స్టేడియంలో వారు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేస్తే మంచి ఫలితాలు సాధించగలరు. బిష్ణోయ్, జడేజా వంటి స్పిన్నర్లు, హెట్‌మైర్, డొనోవన్ ఫెరీరా వంటి హిట్టర్లు, అలాగే ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్‌లతో బ్యాటింగ్ లైనప్ చాలా బలంగా ఉంది" అని ఉతప్ప పేర్కొన్నారు.జట్టు కెప్టెన్సీ గురించి మాట్లాడితే.. "ప్రస్తుతం ఉన్న ఏకైక ప్రశ్న నాయకత్వం గురించి. నా అంచనా ప్రకారం కెప్టెన్సీ అనేది రియాన్ పరాగ్, రవీంద్ర జడేజా మధ్య ఉండే అవకాశం ఉంది. జైస్వాల్ ఈ బాధ్యత కోసం మరికొంత కాలం వేచి చూడాల్సి రావొచ్చు" అని ఆయన జోడించారు.సూర్యపై వేటు, గిల్‌కు నోఛాన్స్.. భారత టీ20 కెప్టెన్‌గా ఎవరంటే?దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే కూడా జట్టు సమతుల్యతపై స్పందించారు. యంగ్ టాలెంట్, అనుభవజ్ఞులైన ప్లేయర్లు, ఆల్‌రౌండర్లతో జట్టు బాగుందని చెప్పారు. అయితే, జోఫ్రా ఆర్చర్ వంటి కీలక బౌలర్ల ఫిట్‌నెస్ గురించి ఆందోళన వ్యక్తం చేస్తూనే, నాయకత్వం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు."ఈ లైనప్‌ను చూసినప్పుడు కెప్టెన్సీయే అత్యంత నిర్ణయాత్మకమైన అంశం అవుతుంది. సంజు శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు అందించిన వ్యక్తిత్వాన్ని మళ్ళీ చూడాలనుకుంటే, దానికి ధ్రువ్ జురెల్ సరైన జోడీ. అంతకు మించి జట్టు చాలా బలంగా ఉంది. జోఫ్రా ఆర్చర్ వంటి ఆటగాళ్ల ఫిట్‌నెస్ కూడా ముఖ్యం. అంతిమంగా, కెప్టెన్ ఎవరో గుర్తించి వారికి స్పష్టత ఇవ్వాలి" అని కుంబ్లే స్పష్టం చేశారు

# టెస్టుల్లో హార్దిక్ పాండ్యా రీఎంట్రీ 'నెవర్ సె నెవర్' అంటూ కీలక వ్యాఖ్యలు



భారత టెస్ట్ క్రికెట్ ప్రస్తుతం స్థిరత్వం లేక ఓటములతో సతమతమవుతోంది. విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ లాంటి సీనియర్ ఆటగాళ్లు టెస్టులకు వీడ్కోలు పలికిన తర్వాత జట్టు కొత్త సమతౌల్యం కోసం ప్రయత్నిస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయం ఈ మార్పుల ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించింది. ఈ నేపథ్యంలో భారత జట్టును మళ్లీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలో నిలబెట్టేందుకు అనుభవజ్ఞుల పాత్ర కీలకమని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాల్సిన అవసరం ఉందని భారత మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప అభిప్రాయపడ్డాడు. టెస్టుల్లో నెం.7 స్థానంలో హార్దిక్ ఆడితే జట్టుకు గణనీయమైన బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నాడు. ప్రస్తుత ఫిట్‌నెస్, ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుంటే హార్దిక్ టెస్ట్ కమ్ బ్యాక్ అసాధ్యం కాదని, క్రికెట్‌లో "నెవర్ సె నెవర్" అన్నది వర్తిస్తుందని ఉతప్ప వ్యాఖ్యానించాడు.హార్దిక్ పాండ్యాకు టెస్టుల్లో బౌలింగ్ లోడే ప్రధాన ప్రశ్నగా మారిందని ఉతప్ప చెప్పాడు. అయితే ఒక ఇన్నింగ్స్‌కు 12 నుంచి 15 ఓవర్లు బౌలింగ్ చేయగలిగితే అతడు తన పాత్రను సమర్థంగా నిర్వర్తించగలడని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఇతర ఆల్‌రౌండర్లు కూడా భారీగా ఓవర్లు బౌలింగ్ చేయడం లేదని, అలాంటి పరిస్థితుల్లో హార్దిక్‌ను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నాడు. టెస్ట్ క్రికెట్ ఆడాలన్న ఆసక్తిని హార్దిక్ వ్యక్తపరిస్తే, అతడి ఫిట్‌నెస్ నిరూపితమైతే బీసీసీఐ కూడా అభ్యంతరం చెప్పే అవకాశం లేదని ఉతప్ప అభిప్రాయం.2017లో టెస్ట్ అరంగేట్రం చేసిన హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు 11 టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అయితే గాయాల సమస్యల కారణంగా 2018 తర్వాత అతడు రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరమయ్యాడు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా అతడి పాత్ర అత్యంత కీలకమైనదని భావిస్తున్న బీసీసీఐ, అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా నిర్వహిస్తూ వస్తోంది. అందుకే హార్దిక్ ఎక్కువగా వైట్‌బాల్ క్రికెట్‌పైనే దృష్టి సారించాడు.అయితే హార్దిక్ ఇప్పటికే టీ20 ప్రపంచకప్, ఆసియా కప్ వంటి ఐసీసీ ట్రోఫీలను గెలిచిన నేపథ్యంలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవాలన్న ఆశ కూడా అతడిలో ఉండటం సహజమని ఉతప్ప పేర్కొన్నాడు. టెస్టుల్లో తిరిగి ఆడి డబ్ల్యూటీసీ గెలిస్తే అది అతడి కెరీర్‌లో గ్రాండ్ స్లామ్‌గా నిలుస్తుందని వ్యాఖ్యానించాడు. భారత జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుంటే, అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యా లాంటి ఆటగాడి సేవలు మళ్లీ టెస్టుల్లో అవసరమా అనే చర్చ ఇప్పుడు మరింత ఊపందుకుంది.

# గంభీర్ ఫేవరేట్ ప్లేయర్‌కు దిమ్మతిరిగే షాక్ టీ20 ప్రపంచకప్ నుంచి ఔట్




ఐసీసీ ప్రపంచ కప్ నకు ముందు టీమిండియాకు చేదు వార్తలు వస్తున్నాయి. హర్షిత్ రాణాను భారత జట్టు నుంచి తొలగించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. హర్షిత్ రాణా జట్టు సెటప్‌లోకి సరిపోలేదనే చర్చ జరుగుతోంది. దీని కారణంగా అతనికి బయటపడే మార్గం చూపించనున్నట్లు తెలుస్తోంది.హర్షిత్ రాణా జట్టులో భాగం, కానీ ప్లేయింగ్ 11లో నో ఛాన్స్.నిజానికి, హర్షిత్ రాణా టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో చేర్చారు. కానీ, అతనికి ప్లేయింగ్ 11లో అవకాశం లభిస్తుందనే ఆశ చాలా తక్కువగా ఉంది. ఎందుకంటే, టీ20 ప్రపంచ కప్ భారత్, శ్రీలంకలలో జరుగుతుంది. అక్కడ పరిస్థితులు స్పిన్‌కు ఎక్కువగా అనుకూలంగా ఉంటాయి. భారతదేశంలో స్పిన్నర్ల జట్టులో ఇప్పటికే స్థిరపడిన, అనుభవజ్ఞులైన పేస్ అటాక్‌ను కలిగి ఉంది. జస్ప్రీత్ బుమ్రా యూనిట్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్ ఎడమచేతి వాటం ఎంపికను అందిస్తాడు. దీంతో పేస్ డిపార్ట్‌మెంట్ అద్భుతంగా కనిపిస్తోంది. అంతేకాకుండా, హార్దిక్ పాండ్యా, శివం దుబే వంటి ఆల్ రౌండర్లు కీలకమైన ఓవర్లు బౌలింగ్ చేయగలరు. దీని వలన మరో స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్ అవసరం తగ్గుతుంది. హర్షిత్ రాణాకు అవకాశం లభించడం దాదాపు అసాధ్యం.స్పిన్నర్లపైనే భారం.భారత్, శ్రీలంకలో జరుగుతున్న ప్రపంచ కప్ సాంప్రదాయకంగా స్పిన్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే పరిస్థితులను సృష్టిస్తుంది. పిచ్‌లు క్షీణిస్తున్న కొద్దీ, స్పిన్నర్లు మరింత ప్రభావవంతంగా మారతారు. ఇటువంటి పరిస్థితులలో, జట్లు అదనపు వేగాన్ని జోడించడం కంటే తమ స్పిన్ దాడిని బలోపేతం చేయడానికి ఇష్టపడతాయి, హర్షిత్ రాణా మ్యాచ్‌లు ఆడే అవకాశాలను మరింత తగ్గిస్తాయి.హర్షిత్ రాణా స్థానంలో వరుణ్ చక్రవర్తికి అవకాశం..పరిస్థితులు, జట్టు అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే, వరుణ్ చక్రవర్తి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకునే రేసులో ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. అతని మిస్టరీ స్పిన్ వేరే కోణాన్ని జోడిస్తుంది. స్లో పిచ్‌లపై అతన్ని విలువైన ఎంపికగా చేస్తుంది. కాబట్టి, హర్షిత్ జట్టులోనే ఉన్నప్పటికీ, పరిస్థితులు లేదా జట్టు సమతుల్యత మార్పు అవసరమైతే తప్ప అతని అవకాశాలు పరిమితంగా ఉంటాయని భావిస్తున్నారు.హర్షిత్ రానా బ్యాకప్ గానే.టోర్నమెంట్ ఈ దశలో, హర్షిత్ రాణాను సాధారణ స్టార్టర్‌గా కాకుండా సందర్భోచిత ఎంపికగా చూడవచ్చు. జట్టు పేస్-ఫ్రెండ్లీ పిచ్‌లో ఆడితే, ఆటగాడికి గాయం అయితే, లేదా బిజీ షెడ్యూల్‌లో బౌలర్లను తిప్పాలనుకుంటే అతనికి అవకాశం లభించవచ్చు. అప్పటి వరకు, అతని పాత్ర ఎక్కువగా ప్రధాన బౌలింగ్ యూనిట్‌కు మద్దతు ఇవ్వడానికి మాత్రమే పరిమితం అవుతుంది.సమయంలో అవకాశానికైనా సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది.

# ఇందులో ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు జీవితాంతం రూ.20 వేల పెన్షన్ ఎవరు అర్హులు!



రిటైర్మెంట్ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం చూస్తున్న వారికి భారత జీవిత బీమా సంస్థ అందిస్తున్న స్మార్ట్ పెన్షన్ పథకం మంచి పరిష్కారంగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా ఒకేసారి పెట్టుబడి పెట్టిన వారికి తక్షణమే పెన్షన్ రూపంలో హామీ ఆదాయం లభిస్తుంది. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ అనేది ఇమిడియట్ అన్యుటీ పథకం. పాలసీ తీసుకున్న వెంటనే పెన్షన్ చెల్లింపులు ప్రారంభమవుతాయి. నెలవారీ, త్రైమాసిక, అర్ధవార్షిక లేదా వార్షికంగా పెన్షన్ పొందే వెసులుబాటు ఇందులో ఉంది.ఈ పాలసీని ఒంటరిగా లేదా మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రారంభించవచ్చు. పాలసీదారులు వారి అవసరాలను బట్టి నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షిక పెన్షన్ ఎంపికలలో ఒకదానిని ఎంచుకోవచ్చు. అదనంగా, పెన్షన్‌ను ఏటా 3% లేదా 6% పెంచడం లేదా మరణం తర్వాత పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందడం వంటి ఎంపికలు ఉన్నాయి.మీరు ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?స్మార్ట్ పెన్షన్ పథకం కింద కనీస యాన్యుటీ కొనుగోలు మొత్తం రూ.1 లక్ష, గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. మీరు కోరుకున్నంత పెట్టుబడి పెట్టవచ్చు. జాతీయ పెన్షన్ వ్యవస్థ (%చీూ%) నుండి పదవీ విరమణ చేస్తున్న చందాదారులకు ఈ పథకం ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. పదవీ విరమణ తర్వాత నెలవారీ విరాళాలను పొందాలనుకునే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ఉపయోగపడుతుంది.నెలకు రూ.20,000 పెన్షన్ ఎలా పొందాలి?లెక్కల ఆధారంగా.. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ పథకం నెలకు రూ.20,000 పెన్షన్ అందిస్తుంది. కానీ రూ.35%-%55 లక్షల వరకు ఒకేసారి పెట్టుబడి పెట్టాలి. అయితే ఈ మొత్తం వయస్సు, ఎంచుకున్న ఎంపికపై ఆధారపడి ఉంటుంది. పదవీ విరమణ తర్వాత చాలా కాలం పాటు స్థిరమైన, సురక్షితమైన ఆదాయాన్ని కోరుకునే వారికి ఈ కొత్త ఎల్ఐసీ పెన్షన్ ప్లాన్ మరింత నమ్మదగిన ఎంపిక. అయితే మీరు పెట్టే పెట్టుబడి ఆధారంగా పెన్షన్ వస్తుందని గమనించండి.హామీతో కూడిన ఆదాయంఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా నిర్ధారిత పెన్షన్ అందించడం. జీవితాంతం పెన్షన్ లభిస్తుండటంతో పాటు, కొన్ని ఆప్షన్లలో పాలసీదారు మరణించిన తర్వాత పెట్టుబడి మొత్తాన్ని నామినీకి తిరిగి చెల్లించే సౌకర్యం కూడా ఉంది.జాయింట్ లైఫ్ ఆప్షన్లుభర్త%-%భార్య ఇద్దరికీ రక్షణ కల్పించేలా జాయింట్ లైఫ్ పెన్షన్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి వ్యక్తి మరణించిన తర్వాత రెండో వ్యక్తికి పెన్షన్ కొనసాగుతుంది. ఇద్దరూ లేనప్పుడు నామినీకి మొత్తాన్ని చెల్లించే విధానాలు కూడా ఉన్నాయి.ఎవరికీ ఉపయోగకరం?రిటైర్మెంట్‌కు చేరుకున్న వారు, రిస్క్ తీసుకోకుండా స్థిర ఆదాయం కోరుకునేవారు, అలాగే లేదా ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను పెన్షన్‌గా మార్చుకోవాలనుకునే వారికి ఈ పథకం అనుకూలంగా ఉంటుంది.పన్ను ప్రయోజనాలుప్రస్తుత ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం కొన్ని సందర్భాల్లో పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పాలసీ తీసుకునే ముందు నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచిస్తున్నారు.ముఖ్య గమనిక: స్మార్ట్ పెన్షన్ పథకం ఒకసారి కొనుగోలు చేసిన తర్వాత సాధారణంగా మార్పులు లేదా రద్దుకు అవకాశం తక్కువగా ఉంటుంది. అందువల్ల వ్యక్తిగత అవసరాలు, భవిష్యత్ ఖర్చులను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రతను కోరుకునేవారికి %ూ×జ% స్మార్ట్ పెన్షన్ పథకం ఒక నమ్మకమైన ఎంపికగా మారుతున్నది.

# ఇప్పుడు అలా కుదరదు మరో సంచలన నిర్ణయానికి సిద్ధమవుతున్న ఆర్బీఐ!




వినియోగదారుల రక్షణను బలోపేతం చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద అడుగు వేస్తోంది. మరో సంచనల నిర్ణయానికి సిద్ధమవుతోంది. ఆర్థిక ఉత్పత్తులు, సేవల విక్రయంలో పెరుగుతున్న మిస్సెల్లింగ్ (తప్పుదారి పట్టించే అమ్మకాలు) సమస్యను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక చర్యలకు సిద్ధమవుతోంది. తన ఆధీనంలో ఉన్న అన్ని నియంత్రిత సంస్థలకు వర్తించేలా ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలపై సమగ్ర నిబంధనలు విడుదల చేయనున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.వినియోగదారులను తప్పుదారి పట్టిస్తూ వేర్వేరు ఆర్థిక పథకాలు, సేవలను విక్రయిస్తుండడాన్ని నివారించడంపై ఆర్బీఐ దృష్టి సారిస్తోంది. 2024%-%25 బ్యాంకింగ్ రంగం ధోరణులు, పురోగతిపై విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. మిస్సెల్లింగ్ వల్ల వినియోగదారులతో పాటు మొత్తం ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొంది. అందుకే ఈ సమస్యను నివారించేందుకు స్పష్టమైన, కఠినమైన మార్గదర్శకాలు అవసరమని తెలిపింది.సిప్‌లో రూ.3000 పెట్టుబడి పెడితే 10 ఏళ్లలో ఎంత సంపాదించవచ్చు!ఈ సమాచారం సోమవారం విడుదల చేసిన బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2024-25 ట్రెండ్స్ అండ్ ప్రోగ్రెస్ నివేదికలో అందించింది. ఆర్బీఐ తన భవిష్యత్ విధానాలు సైబర్ భద్రత, మోసాల నివారణ, కస్టమర్ రక్షణ, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడంపై దృష్టి సారిస్తాయని స్పష్టం చేసింది. రుణాల వసూలు సమయంలో రికవరీ ఏజెంట్ల ప్రవర్తనపై ఉన్న ప్రస్తుత నిబంధనలను కూడా సమీక్షించి, అన్ని రంగాలకు ఒకే విధంగా వర్తించే ఏకీకృత మార్గదర్శకాలు జారీ చేయాలని ఆర్‌బీఐ యోచిస్తోంది.ఆర్థిక ఉత్పత్తులను తప్పుగా అమ్మడం వల్ల కస్టమర్లపై ప్రభావం చూపడమే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థ విశ్వసనీయత, స్థిరత్వం దెబ్బతింటుందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుత నిబంధనలను సమీక్షిస్తోంది. సమన్వయ మార్గదర్శకాలను ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. ఇది రికవరీ ఏజెంట్ల పాత్ర, రుణ రికవరీ ప్రక్రియ, ప్రవర్తన సంబంధిత విషయాలను కవర్ చేస్తుంది.డిజిటల్ మోసాలు, సైబర్ భద్రతపై ప్రత్యేక దృష్టి డిజిటల్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారుల రక్షణ, సైబర్ సెక్యూరిటీపై ఆర్‌బీఐ దృష్టిని మరింత పెంచింది. ఈ క్రమంలో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సహా ఇతర సంబంధిత సంస్థలతో కలిసి సైబర్ ఆధారిత మోసాలను అరికట్టే చర్యలు చేపడుతోంది. డిజిటల్, సైబర్ మోసాలకు సంబంధించి, ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి, కస్టమర్ రక్షణను బలోపేతం చేయడానికి చర్యలను అభివృద్ధి చేయడానికి హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సహా ఇతర వాటాదారులతో కలిసి పనిచేస్తున్నట్లు ఆర్బీఐ పేర్కొంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు బలమైన అంతర్గత నియంత్రణలు, తగినంత ఫిర్యాదుల పరిష్కార అధికారులు, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని నివేదిక నొక్కి చెప్పింది.కొత్త చెల్లింపు మార్గాల ఆవిర్భావం, డిజిటల్ లావాదేవీల పెరుగుతున్న పరిమాణం, మారుతున్న మోసపూరిత పద్ధతులను ఉటంకిస్తూ, అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలకు పరిమిత కస్టమర్ బాధ్యతపై 2017 మార్గదర్శకాలను సమీక్షిస్తున్నట్లుపేర్కొంది.ఆర్‌బిఐ ఒక ప్రత్యేక సాధనాన్ని అభివృద్ధి చేసింది:ఇటీవలి తన ప్రయత్నాలను ఉటంకిస్తూ, మ్యూల్ ఖాతాలను గుర్తించడానికి అనే సాధనాన్ని అభివృద్ధి చేసినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ వ్యవస్థ డిసెంబర్ 17, 2025 నాటికి 23 బ్యాంకులలో అమలు చేయనున్నారు. అదనంగా అనుమానాస్పద లావాదేవీలను ఫ్లాగ్ చేయడానికి, మోసాలను నిరోధించడంలో సహాయపడటానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించే డిజిటల్ చెల్లింపుల ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ పై పని జరుగుతోంది.మోసం గణాంకాలు ఏమి చెబుతున్నాయి:నివేదిక ప్రకారం, 2024-25లో మోసం కేసుల సంఖ్య తగ్గింది. కానీ దానిలో ఉన్న మొత్తం పెరిగింది. మార్చి 27, 2023 నాటి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా 122 కేసులను (రూ.18,336 కోట్లు) తిరిగి మూల్యాంకనం చేసి నివేదించడం దీనికి ప్రధాన కారణం. సంఘటనల పరంగా మొత్తంమోసాలు 66.8% వాటా కలిగి ఉండగా, ముందస్తు మోసాలు మొత్తం మొత్తంలో 33.1% వాటా కలిగి ఉన్నాయి. ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ సంఖ్యలో కేసులను నివేదించగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు మొత్తం పరంగా ఎక్కువ మోసాలను నివేదించాయి.

# కొత్త పీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్





చదువు పూర్తి చేసుకొని తొలి ఉద్యోగం ప్రారంభించబోతున్న వారికి కేంద్ర ప్రభుత్వం ఒక గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధాన్ మంత్రి వికాస్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రభుత్వం ఇప్పుడు రూ.15,000 ప్రోత్సాహకాన్ని అందిస్తుందని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ట్వీట్ చేసింది. మంత్రిత్వ శాఖ ట్వీట్ ప్రకారం.. మీరు మొదటిసారి ఉద్యోగంలోకి ప్రవేశిస్తుంటే, అంటే మీరు లో మొదటిసారిగా నమోదు చేసుకుంటున్నట్లయితే , మీకు ఈ పథకం కింద రూ.15,000 మొత్తాన్ని అందిస్తారు. ఈ పథకం గురిం చి మరింత సమాచారాన్ని మీరు లో కనుగొనవచ్చు. ఈ పథకం మొద టిసారి లో నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రయోజనం లభిస్తు ంది.ప్రయోజనం ఎలా పొందాలి?ఈ పథకం నుండి ప్రయోజనం పొందడానికి మీరు రిజిస్టర్ అయి ఉండాలి. అంటే మీరు ఉద్యోగం ప్రారంభించినప్పుడు మీ ??ఖాతా తెరవబడుతుంది. మీరు మీ ఖాతాను తెరిచిన తర్వాత మీరు లో రిజిస్టర్ అవుతారు. ఈ ఖాతా మీ ఖాతాకు లింక్ చేయబడుతుంది . అప్పుడు మీరు ఈ పథకం ప్రయోజనాలను ప్రోత్సాహకంగా పొందుతారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడా నికి మీరు ని సందర్శించడం ద్వారా మిమ్మల్ని మీరు నమోదు చేసుకోవచ్చు. మీరు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.ఉపసంహరణ నియమాలుఇది మొదటిసారి ఉద్యోగం చేస్తున్న వారి కోసం. మీరు ఇప్పటికే లో రిజిస్టర్ అయి ఉండి , మీ నుండి డబ్బును విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే.. కొత్త నిబంధనల ప్రకారం తా నుండి డబ్బును విత్‌డ్రా మునుపటి కంటే సులభం అయింది. త్వరలో కార్డు ద్వారా కూడా విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందించబోతోంది. మీరు వివాహం కోసం, ఇల్లు కొనడం లేదా ఇంటి మరమ్మత్తు కోసం, పిల్లల విద్య, అనారోగ్యం కోసం మీ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు.

బుధవారం,
డిసెంబర్ 31, 2025
నిజాయితీ ... నిజమే ... TGTEL/25/A3750
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఫ్యాన్స్ కోసం రెబల్ స్టార్ ప్రభాస్ న్యూఇయర్ సర్ప్రైజ్ ప్లాన్ చేస్తున్నాడా?



ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇప్పటికే స్టార్ట్ అయింది. ఫస్ట్ లుక్ పోస్టర్ కోసం ప్రత్యేక షూట్ కూడా పూర్తి చేశారు. ఆ పోస్టర్ ఎప్పుడు రిలీజ్ అవుతుంది, ఏ సమయంలో డ్రాప్ చేస్తారో మాత్రం ఇప్పటివరకు అప్డేట్ ఇవ్వలేదు. ఈ ప్రాజెక్ట్ ప్రీ-ప్రొడక్షన్ జోరుగా సాగుతోంది. కాస్టింగ్ వర్క్ కూడా జరుగుతోంది. లీకులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హీరోను రాబోయే 6 నెలలు పబ్లిక్ అప్పియరెన్స్‌లు అవాయిడ్ చేయమని డైరెక్టర్ సజెస్ట్ చేశాడట. ఇంతకుముందు వచ్చిన వాయిస్ ప్రోమో భారీ సక్సెస్ అయింది.ఇప్పుడు ఫస్ట్ లుక్ పోస్టర్ కోసం అంచనాలు పీక్‌కు చేరాయి. గతంలో ఒక సినిమా ఫస్ట్ లుక్ న్యూఇయర్ నైట్‌లో రిలీజ్ చేయగా ఇంటర్నెట్ లో దారుణంగా వైరలైంది. అదే ప్యాటర్న్ ఇక్కడ కూడా ఫాలో అవుతుందని ఇన్సైడ్ టాక్. డిసెంబర్ 31 నైట్ ఆ పోస్టర్ డ్రాప్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ కాంబినేషన్‌లో సినిమా కోసం అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. స్పిరిట్ ఫస్ట్ లుక్ డేట్ లాక్ అయిందా?సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న స్పిరిట్. ఇది వంగా కెరీర్‌లో అతిపెద్ద ప్రాజెక్ట్. ప్రభాస్ 25వ సినిమా కూడా. వంగా మూడో చిత్రం. తెలుగులో రెండో సినిమా. రెగ్యులర్ షూటింగ్ ఇటీవల ప్రారంభమైంది. ఫస్ట్ లుక్ పోస్టర్ షూట్ ప్రత్యేకంగా జరిగిందని తెలుస్తోంది. న్యూఇయర్ నైట్ అంటే డిసెంబర్ 31న ఈ పోస్టర్ రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. యానిమల్ ఫస్ట్ లుక్ కూడా అదే రోజు విడుదల చేయగా సంచలనం సృష్టించింది.న్యూఇయర్ బ్లాస్ట్ ఖాయమా?స్పిరిట్ ఫస్ట్ లుక్ రిలీజ్ అయితే ఇంటర్నెట్ మళ్లీ షేక్ అవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రభాస్-వంగా కాంబో అభిమానులకు భారీ గిఫ్ట్‌గా మారనుంది. షూటింగ్ సీక్రసీ కోసం ప్రభాస్ పబ్లిక్ ఈవెంట్స్ తగ్గించనున్నాడు. ఇంతకుముందు వచ్చిన వాయిస్ ప్రోమో ట్రెండ్ అయింది. ఇప్పుడు పోస్టర్ కూడా అదే రేంజ్‌లో సంచలనం రేపనుంది. ప్రొడక్షన్ టీమ్ అధికారిక అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్‌కు ఈ అప్‌డేట్ పర్ఫెక్ట్ బూస్ట్ ఇస్తుందనడంలో సందేహం లేదు.స్పిరిట్ సినిమా ప్రీ-ప్రొడక్షన్ వర్క్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. కాస్టింగ్ ప్రాసెస్ కూడా జరుగుతోంది. ప్రభాస్ లుక్ సీక్రెట్‌గా ఉంచుతున్నారు. వంగా స్టైల్ యాక్షన్ డ్రామాతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. న్యూఇయర్ నైట్ ఫస్ట్ లుక్ డ్రాప్ అయితే ట్రెండ్ సృష్టించడం ఖాయం. ప్రభాస్ ఫ్యాన్స్ ఎక్సైట్‌మెంట్ పీక్‌లో ఉంది. ఈ అప్‌డేట్ ఖరారు అయితే 2026 సంక్రాంతి సెలబ్రేషన్స్ మరింత స్పెషల్ అవుతాయి.

# ఇన్‌స్టాలో పెళ్లి డేట్ అనౌన్స్ చేసిన శిరీష్! ఆరోజు అల్లు అర్జున్ లైఫ్‌లో వెరీ స్పెషల్ డే




పెళ్లి పీటలెక్కనున్న శిరీష్ స్పెషల్ వీడియో చేసి దాన్ని షేర్ చేశాడు. ఆ వీడియోలో అన్నయ్య అర్జున్ పిల్లలతో కలిసి ఫన్ చేస్తూ డేట్ రివీల్ చేశాడు. ఆ డేట్ సాధారణం కాదు, అల్లు ఫ్యామిలీకి భారీ సెంటిమెంట్ ఉంది. ఏ డేట్ ఫిక్స్ అయింది. ఆరోజు అల్లు అర్జున్‌కు ఎందుకు స్పెషల్ తెలుసా.అల్లు శిరీష్ నయనిక రెడ్డి నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అక్టోబర్ 31న ఘనంగా జరిగిన ఆ కార్యక్రమంలో అల్లు ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు. ఇప్పుడు పెళ్లి డేట్ కూడా ఖరారు అయింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ ఫన్ రీల్‌లో అల్లు అర్జున్ పిల్లలు అల్లు అయాన్, అల్లు అర్హతో కలిసి శిరీష్ ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. పిల్లలు బాబాయ్ పెళ్లి ఎప్పుడు అంటూ అడగ్గా మార్చి 6, 2026 అని చెప్పారు. సంగీత్ ఉంటుందా అని అడిగితే దక్షిణాది వాళ్లమని, మా సంప్రదాయాలు వేరని ఫన్నీగా రిప్లై ఇచ్చారు. ఈ వీడియో క్షణాల్లో వైరల్ అయింది. ఆ డేట్‌లో ఉన్న స్పెషల్ సెంటిమెంట్ ఏమిటో తెలుసా?అన్నయ్య అర్జున్ కు ఏంటి స్పెషల్?అల్లు శిరీష్ %-% నయనిక రెడ్డి పెళ్లి మార్చి 6, 2026న జరగనుంది. ఈ డేట్ యాదృచ్ఛికంగా ఎంచుకున్నది కాదు. అల్లు అర్జున్ %-% స్నేహా రెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6న జరిగింది. కుండలి ప్రకారం రెండు డేట్లు వచ్చాయని, వెన్యూ అవైలబిలిటీ బట్టి మార్చి 6ను ఎంచుకున్నామని శిరీష్ చెప్పాడు. తర్వాతే ఈ హ్యాపీ కాయిన్సిడెన్స్ గుర్తుకు వచ్చిందని తెలిపాడు. అన్నయ్య జీవితం ఇన్‌స్పిరేషన్ అని, తనదీ అలాంటి జర్నీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.శిరీష్ పెళ్లి స్పెషల్స్ ఏంటి?శిరీష్ పోస్ట్ చేసిన రీల్‌లో పిల్లలతో కలిసి ట్రెండింగ్ మీమ్‌ను రీక్రియేట్ చేశారు. సౌత్ ఇండియన్ సంప్రదాయాలు మా సొంతమని, సంగీత్ లేదని ఫన్నీగా చెప్పడం అభిమానుల్ని అలరించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. నిశ్చితార్థం నుంచి పెళ్లి వరకు అల్లు ఫ్యామిలీలో ఆనందోత్సాహాలు కొనసాగుతున్నాయి. మార్చి 6న అల్లు ఇంట డబుల్ సెలబ్రేషన్స్ జరగనున్నాయి. అర్జున్ దంపతుల యానివర్సరీతో పాటు శిరీష్ పెళ్లి కూడా ఒకేసారి జరగడం స్పెషల్.అల్లు శిరీష్ %-% నయనిక లవ్ స్టోరీ వరుణ్ తేజ్ %-% లావణ్య పెళ్లి సమయంలో మొదలైంది. 2023 నుంచి డేటింగ్ చేస్తున్నారు. అక్టోబర్ 31న నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఇప్పుడు పెళ్లి డేట్ కూడా ఫిక్స్ అయింది. ఈ సెంటిమెంట్ డేట్‌తో అల్లు ఫ్యామిలీ మరింత ఆనందంలో మునిగితేలుతోంది. అభిమానులు కూడా కాబోయే జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఎర్రటి చీరలో ముద్దుగుమ్మలా



అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.హీరోయిన్ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఒకప్పుడు వరస సినిమాలు, స్పెషల్ సాంగ్స్‌తో సందడి చేసిన ఈ చిన్నది. ఈ మధ్య కాస్త సైలెంట్ అయ్యిందనే చెప్పాలి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ముద్దుగుమ్మకు సినిమా అవకాశాలు చాలా వరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం ఈ నటి కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సరస జననాయగన్ మూవీలో నటిస్తుంది.హీరోయిన్ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఒకప్పుడు వరస సినిమాలు, స్పెషల్ సాంగ్స్‌తో సందడి చేసిన ఈ చిన్నది. ఈ మధ్య కాస్త సైలెంట్ అయ్యిందనే చెప్పాలి. గతంతో పోలిస్తే ప్రస్తుతం నటి కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సరస జననాయగన్ మూవీలో నటిస్తుంది.ఒక లైలా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ పూజా. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సినిమాలు ఫ్లాప్ అయినప్పటికీ , ఈ అమ్మడుకు మాత్రం మంచి అవకాశాలే వచ్చాయి.ఒక లైలా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ పూజా. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సినిమాలు ఫ్లాప్ అయినప్పటికీ , ఈ అమ్మడుకు మాత్రం మంచి అవకాశాలే వచ్చాయి.ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది. అల్లు అర్జున్ సరసన దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, అలా వైకుంఠ పురం , రాధే శ్యామ్, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ స్టార్ హీరోల అందరి సరసన నటించింది.ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది. అల్లు అర్జున్ సరసన దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, అలా వైకుంఠ పురం , రాధే శ్యామ్, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ స్టార్ హీరోల అందరి సరసన నటించింది.ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది.ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.సంక్రాంతికి ఈ చిన్నది జననాయగన్ మూవీతో అభిమానులను పలకరించనుంది. దీంతో ఈ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొన్న ముద్దుగుమ్మ రెడ్ కలర్ చీరలో మెరిసిపోయింది. అదరిపోయే లుక్‌లో తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# సెకండ్ ఇన్నింగ్స్‌లో అదరగొడుతున్న ఫ్యామిలీ హీరో!




ఇప్పుడు మరో భారీ సినిమాలో ఆ నటుడు ఊహించని మేకోవర్‌తో ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది. చెదిరిన జుట్టు, గడ్డం, విరిగిన కళ్లజోడుతో ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఆ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని అర్థమవుతోంది. ఎవరీ నటుడు, ఏ సినిమా గురించి మాట్లాడుతున్నామో అర్థమైందా?1989లో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. గాయం, అంతఃపురం, శుభలగ్నం లాంటి హిట్లతో కుటుంబ కథానాయకుడిగా మారాడు. కానీ హిట్లు తగ్గడంతో కెరీర్ డౌన్ అయింది. 2014లో బాలకృష్ణ సినిమాలో విలన్‌గా మారి సంచలనం సృష్టించాడు. అప్పటి నుంచి సెకండ్ ఇన్నింగ్స్ సూపర్ హిట్ అవుతోంది. ప్రతి పాత్రలో లీనమై నటించి ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించాడు. తాజాగా రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న రూరల్ యాక్షన్ డ్రామా పెద్ది సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. ఆ సినిమా నుంచి ఆ నటుడి ఫస్ట్ లుక్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ లుక్ ప్రేక్షకుల్ని షాక్‌కు గురిచేసింది.అప్పలసూరి లుక్ షాక్ ఇచ్చిందా?జగపతి బాబు సెకండ్ ఇన్నింగ్స్ 2014లో లెజెండ్ సినిమాతో మొదలైంది. బాలకృష్ణ సరసన జితేంద్ర (జిత్తు) పాత్రలో క్రూరమైన విలన్‌గా నటించాడు. బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీతో సంచలనం సృష్టించాడు. ఈ రోల్ ఆయనకు విలన్ ఇమేజ్ తెచ్చి కెరీర్‌ను బూస్ట్ చేసింది. ఇప్పుడు పెద్ది సినిమాలో అప్పలసూరి పాత్రలో కనిపిస్తున్నాడు. ఈ ఫస్ట్ లుక్‌లో చెదిరిన జుట్టు, ఒత్తైన గడ్డం, దారంతో కట్టిన కళ్లజోడుతో రా ఇంటెన్స్ లుక్ ఇచ్చాడు. ఈ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండబోతోంది.పెద్ది అప్పలసూరి కొత్త అధ్యాయమా? సెకండ్ ఇన్నింగ్స్‌లో జగపతి బాబు విలన్ రోల్స్‌కే పరిమితం కాలేదు. శ్రీమంతుడు సినిమాలో మహేష్ బాబు సరసన రవికాంత్ పాత్ర పోషించాడు. నాన్నకు ప్రేమతోలో ఎన్టీఆర్ సరసన కృష్ణమూర్తి కౌటిల్యగా స్టైలిష్ విలన్‌గా మెప్పించాడు. రంగస్థలంలో రామ్ చరణ్ సరసన ఫణీంద్ర భూపతిగా గ్రామ అధ్యక్షుడి రోల్‌లో డైలాగులు, బాడీ లాంగ్వేజ్‌తో హైలైట్ అయ్యాడు. ప్రతి పాత్రలో వైవిధ్యం చూపించి నటనతో అలరించాడు. ఇప్పుడు పెద్ది సినిమాలో అప్పలసూరి పాత్ర జగపతిబాబు కెరీర్‌లో మరో మైలురాయి కానుంది.జగపతి బాబు నటన ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆయన చేసిన, చేస్తున్న రోల్స్ అన్నీ బాగా పాపులర్ అయ్యాయి. పెద్ది ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కుతున్న ఈ రూరల్ డ్రామా అంచనాలు పెంచుతోంది. జగపతి బాబు మరోసారి తన విశ్వరూపం చూపనున్నాడు.

# సినిమాల స్పీడ్ తగ్గించిన తెలుగమ్మాయి



సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్న తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఈ ముద్దుగుమ్మ తన అందంతో నటనతో ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల తార. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ చిన్నది. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమాతో హిట్ అందుకోవడంతో పాటు వరుస ఆఫర్స్ అందుకుంది. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమాతో హిట్ అందుకోవడంతో పాటు వరుస ఆఫర్స్ అందుకుంది. అనన్య నాగళ్ల వరుసగా సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతుంది. హిట్లు, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది ఈ ముద్దుగుమ్మ. అయితే అనన్య పెద్ద సినిమా ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఒక్క బడా హీరో సినిమా ఛాన్స్ వస్తే ఈ అమ్మడి కెరీర్ టర్న్ అవుతుందని ఫ్యాన్స్ అంటున్నారు. అనన్య నాగళ్ల వరుసగా సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతుంది. హిట్లు, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది ఈ ముద్దుగుమ్మ. అయితే అనన్య పెద్ద సినిమా ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఒక్క బడా హీరో సినిమా ఛాన్స్ వస్తే ఈ అమ్మడి కెరీర్ టర్న్ అవుతుందని ఫ్యాన్స్ అంటున్నారు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది కానీ సినిమాల్లో మాత్రం బిజీ అవ్వడం లేదు ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. చీరకట్టులో అదరగొడుతూనే.. మోడ్రన్ డ్రస్సుల్లోనూ మెప్పిస్తుంది. తన అందాలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ భామ.

# నా కులం కారణంగా ఛాన్స్‌లు ఇవ్వలేదు



బుల్లి తెర నుంచి వెండి తెరకు అడుగులేసిన వారు చాలా మంది ఉన్నారు.. హీరోలుగా, హీరోయిన్స్‌గా, కమెడియన్స్‌గా సహాయకపాత్రల్లో నటిస్తూ అలరిస్తున్నారు. వారిలో రవికృష్ణ ఒకరు. సీరియల్స్ లో తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు రవికృష్ణ. బుల్లితెరపై మొగలిరే కులు సీరియల్‌లో దుర్గ పాత్రతో టీవీ ఆడియన్స్ ను ఆకట్టుకున్నాడు, ఇక వెండితెరపై విరూపాక్ష సినిమాలో భైరవ పాత్రతో ప్రేక్షకులను భయపెట్టాడు. అలాగే ఇటీవలే దండోరా చిత్రంలో కీలకపాత్రతో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. తాజాగా ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.రవికృష్ణ తన వృత్తిని సీరియల్స్‌కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రారంభించాడు. మొదట్లో రోజుకు 50 రూపాయలు ఇచ్చేవారని అని తెలిపాడు. నటుడిగా మారిన తర్వాత రోజుకు 750 రూపాయలు వరకు చేరుకున్నారు. మొగలిరేకులు సీరియల్‌లోని దుర్గ పాత్ర ఆయనకు విశేష గుర్తింపు తెచ్చిపెట్టింది. సీరియల్స్‌లో చిన్న విరామం లభించినప్పుడు బిగ్ బాస్ సీజన్ 3లో పాల్గొన్నాడు. అక్కడి నుండి సినిమాల పై దృష్టి సారించి, విరూపాక్షలో మంచి అవకాశాన్ని అందుకున్నాడు. అయితే, ఇండస్ట్రీలో కుల వివక్ష ఒక చేదు అనుభవంగా మిగిలిందని అన్నాడు రవికృష్ణ. కులం కారణంగా సినిమా ఆఫర్స్ కోల్పోయాను అని అన్నాడు.సినిమా ఆఫర్స్ వచ్చినపుడు అగ్రిమెంట్ చేయటానికి నా పేరు ఇవ్వండి అని అడిగినప్పుడు. తన పాన్ కార్డు లేదా ఆధార్ పంపిన తర్వాత తన పూర్తి పేరు, ఇంటిపేరు తోట చూసి కొన్ని ప్రాజెక్టులు తన చేజారినట్లు ఆయన వెల్లడించాడు. ఈ విధంగా మూడు, నాలుగు ప్రాజెక్టులను కోల్పోయానని తెలిపాడు. కొందరు దర్శకులు నేరుగా చెప్పకుండా హీరో కంటే నువ్వు కొంచెం హైట్ ఎక్కువ ఉన్నావు వంటి కారణాలు చూపించి అవకాశాలు నిరాకరించినట్లు పేర్కొన్నాడు. టెలివిజన్ నటుడిగా సినిమాలకు మారినప్పుడు కూడా అనేక వివక్షలను ఎదుర్కొన్నట్లు రవికృష్ణ తెలిపాడు. నువ్వు సీరియల్ నటుడివి కదా.! చిన్నచిన్న క్యారెక్టర్స్ చేసుకో. ఇక్కడ హీరో అవ్వాలని మైండ్‌లో పెట్టుకోకు అని కొందరు అన్నారని తెలిపాడు. విరూపాక్ష తర్వాత అంతా మారిపోయింది. ప్రస్తుతం తనను ఒక నటుడిగా పరిశ్రమ ఆదరిస్తోందని తెలిపాడు రవికృష్ణ.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com